జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 66 విశాఖపట్నం ఆదివారం 21 నవంబరు 2021 8 పేజీలు వెల : 5.00



## నటుడు కైకాల పరిస్థితి మరింత విషమం

హైదరాబాద్, నవంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ ఆరోగ్య పరిస్థితి చాలా విషమంగా ఉందని అపోలో హాస్పిటల్ వైద్యులు చెబుతున్నారు. కైకాల ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులెటిన్ ప్రకటించారు. వెంటిలేటర్ పై ఉంచి చికిత్స అందించేందుకు వైద్య బృందం తీవ్రంగా శ్రమిస్తోందని తెలిపారు. గత కొంత కాలంగా కరోనా అనంతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ఆయన ఇవాళ ఉదయం 7.30 గంటలకు హాస్పిటల్‌లో చేరినట్లు వివరించారు. పలు అవయవాలు పనిచేయడం లేదని.. అందువల్ల ఆయన ఆరోగ్య పరిస్థితిని సాధారణ స్థాయికి తెచ్చేందుకు వైద్యుల బృందం పనిచేస్తోందని వివరించారు.

# తక్షణ సాయం రూ.5 లక్షలు

- మృతుల కుటుంబాలకు వెంటనే ఇవ్వండి..
- అధికారులకు సీఎం వైఎస్ జగన్ ఆదేశం
- వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే
- ఇళ్లల్లోకి నీరు వచ్చిన వారికి రూ.2 వేలు చొప్పున సాయం
- ముంపు గ్రామాల ప్రజలకు ఉచితంగా నిత్యావసర సరుకులు
- రైతులను ఆదుకుంటాం.. వరద తగ్గగానే పంట నష్టం అంచనా
- కడప, రేణిగుంట విమానాశ్రయాల్లో అధికారులతో సీఎం సమీక్ష



అమరావతి/సాక్షి ప్రతినిధి, కడప/సాక్షి, తిరుపతి: వరద ముంపు బాధితులకు తక్షణ ఆర్థిక సాయంతో పాటు పారిశుధ్య కార్యక్రమాలపై దృష్టి సారించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు, వరదలకు గురైన వైఎస్సార్, చిత్తూరు జిల్లాల్లోని ప్రాంతాల్లో శనివారం ఆయన ఏరియల్ సర్వే నిర్వహించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ఉదయం 10.32 గంటలకు కడప విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి.. సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమైన నేవీ సిబ్బందిని కలుసుకున్నారు. వరద పరిస్థితులపై స్థానిక ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో మాట్లాడారు. కలెక్టర్ విజయరామరాజు, ప్రత్యేక అధికారి శశిభూషణ్‌కుమార్‌లు వైఎస్సార్ జిల్లాలో పరిస్థితిని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాల్సిన చర్యల గురించి సీఎం పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇరు జిల్లాల్లో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఆ తర్వాత రేణిగుంట ఎయిర్‌పోర్టులో చిత్తూరు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో సీఎం ఆదేశాలు, సూచనలు ఇలా ఉన్నాయి.

**ఉదారంగా వ్యవహరించండి**

వరదల వల్ల నష్టపోయిన ప్రజలను ఉదారంగా ఆదుకోవాలి. మృతుల కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షల సాయం అందజేయాలి. ఊహించని వరదలతో పంటలు, పంట పొలాలు, ఇళ్లు నష్టపోయిన వారికి అన్ని రకాలుగా సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(మిగతా 2లో..)





## జగన్ టీం చేసిన వ్యాఖ్యలను ఖండించిన జగ్గారెడ్డి

హైదరాబాద్, నవంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి:జగన్ టీం చంద్రబాబుపై చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు సీనియర్ ఎమ్మెల్యే జగ్గా రెడ్డి. తనకేమీ చంద్రబాబుతో పరిచయం లేదని.. కానీ సీనియర్ నాయకుడిపై అలాంటి వ్యాఖ్యలు చేయడం సబబుకాదని ఆయన హితవు పలికారు.మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కంటనీరు పెట్టడంపై ప్రాంతాలకతీతంగా నేతలు స్పందిస్తున్నారు. అసెంబ్లీ సాక్షిగా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేల వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నేతల వ్యక్తిగత విమర్శలతో చంద్రబాబు కంటతడి పెట్టడంపై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే, సీనియర్ నేత జగ్గా రెడ్డి ఘాటుగా స్పందించారు. రాజకీయాల్లో విమర్శలు చేయొచ్చు కానీ వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన అన్నారు. జగన్ టీం చేసిన వ్యాఖ్యలను జగ్గా రెడ్డి తీవ్రంగా ఖండించారు. (మిగతా 2లో..)

## ఏపీకి పొంచి ఉన్న మరో గండం



అమరావతి, నవంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి:ఏపీకి ఇంకా వర్ష ముప్పు వీడలేదని వాతావరణ శాఖ తెలిపింది. ఎందుకంటే..తమిళనాడులో వాయుగుండం బలహీనపడింది. ఉత్తర తమిళనాడు, రాయలసీమ, కర్నాటక ప్రాంతాల్లో.. ఈ వాయుగుండం అల్పపీడనంగా మారింది దీని ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తారు వర్షాలు పడనున్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. అటు 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. ఇప్పటికే ఏపీపై వాయుగుండం ఎఫెక్ట్ 4 జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కడప, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు అధికారులు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అల్పపీడనం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమల్లో చాలాచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు, ఒకటి రెండు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. (మిగతా 2లో..)

## సీబీఎస్ఈకి 1,092 స్కూళ్లు ఎంపిక



అమరావతి: రాష్ట్రంలోని పాఠశాలల్లో సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) విధానాన్ని అమలు చేసేందుకు విద్యా శాఖ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. పాఠశాల విద్యలో సమూల సంస్కరణలు తెస్తున్న నేపథ్యంలో సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. పాఠశాల విద్యా వ్యవస్థలో ముఖ్యంగా మూల్యాంకన విధానంలో పూర్తి సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఇందుకు ప్రభుత్వ స్కూళ్లలో సీబీఎస్ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ పరీక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుంది.అందుకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దే ఉద్దేశంతో సీబీఎస్ఈ విధానానికి శ్రీకారం చుట్టింది. (మిగతా 2లో..)

## ట్రూఅప్‌కు తాత్కాలిక బ్రేక్



అమరావతి: రాష్ట్రంలో ఇంధన సర్దుబాటు చార్జీల (ట్రూ అప్)కు తాత్కాలికంగా బ్రేక్ పడింది. విద్యుత్ బిల్లుల్లో ట్రూఅప్ చార్జీలను ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల చార్జీలతో కలిపి సెప్టెంబరు, అక్టోబరు నెలల బిల్లుల్లో వసూలు చేశారు. దీంతో డిస్కంలు తమ నష్టాల్ని కొంత మేర భర్తీ చేసుకోగలిగాయి. అయితే ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) తన ఆదేశాలను వెనక్కి తీసుకోవడంతో ఈ నెల విద్యుత్ బిల్లులు (అక్టోబరు చార్జీలు) ట్రూఅప్ చార్జీ లేకుండానే వినియోగదారులకు అందాయి.

**రెండు నెలలు వసూలు**

2014–15 ఆర్థిక సవంత్సరం నుంచి 2018–19 మధ్య కాలానికి ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత (మిగతా 2లో..)

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీకి అవార్డుల పంట



అమరావతి: జాతీయ స్థాయిలో ఏపీ మరోసారి సత్తా చాటింది. స్వచ్ఛ సర్వేక్షన్–2021 వివిధ విభాగాల్లో రాష్ట్రానికి 11 అవార్డులు దక్కాయి. పట్టణ, నగర ప్రాంత ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడంలో భాగంగా పారిశుధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై సీఎం వైఎస్ జగన్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' (క్లాప్) వంటి కార్యక్రమాన్ని చేపడుతోంది. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధ నేపథ్యంలో గత ఏడాది స్వచ్ఛ సర్వేక్షన్ కింద రాష్టానికి ఆరు అవార్డులు వస్తే ఈసారి ఆ సంఖ్య 11కు పెరిగింది. అలాగే, ఈ అంశంలో గత ఏడాది రాష్ట్రం 6వ స్థానంలో ఉంటే ఈ ఏడాది 5వ స్థానంలో నిలిచింది. (మిగతా 2లో..)

## భువనేశ్వరికి అండగా నందమూరి కుటుంబం



హైదరాబాద్,నవంబరు 20, ప్రజాపాలన ప్రతినిధి: అసెంబ్లీలో శుక్రవారం మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు కుటుంబంపై వైసీపీ ఎమ్మెల్యేలు అనుచిత వ్యాఖ్యలు చేయడంపై నందమూరి కుటుంబం తీవ్రంగా స్పందించింది. చంద్రబాబు సతీమణి భువనేశ్వరికి అండగా నందమూరి కుటుంబం నిలిచింది. శనివారం మీడియా సమావేశంలో తమ మనోభావాలను వ్యక్తం చేశారు. జరిగిన పరిణామాలు దురదృష్టకరమైనవని వారు అన్నారు. వ్యక్తిగత అజెండాగా పెట్టుకుని వైసీపీ నేతలు మాటల దాడి చేశారని మండిపడ్డారు. అసలు అసెంబ్లీలో ఉన్నామా?.. గొడ్ల చావిడిలో ఉన్నామా? అర్థం కాలేదన్నారు. అసెంబ్లీలో వ్యక్తిగత దూషణలు సరైనవికావని, సభలోవాగ్వాదం సహజమని, సవాళు, ప్రతి సవాళ్లు ఆనవాయితీ అని నందమూరి కుటుంబం పేర్కొంది. ఇప్పటికైనా వైసీపీ నేతలు మారకుంటే వెడలు వంచి మారుస్తామని నందమూరి కుటుంబం హెచ్చరించింది. అధికారం శాశ్వతం కాదని, ఇక్కడ వేము చేతులు కట్టుకుని కూర్చోలేదని అన్నారు. పార్టీ ఆఫీస్‌పై దాడి చేసినా సహించామంటూ... ఇకపై తమ ఆడవాళ్ల జోలికి వస్తే సహించేది లేదన్నారు. తమ కుటుంబంపై మాట్లాడితే ఖబడ్దార్... అంటూ నందమూరి కుటుంబం తీవ్రస్థాయిలో హెచ్చరించింది. మెజార్టీ ఉంది కదా అని విర్రవీగి మాట్లాడితే ఊరుకునేది లేదని నందమూరి కుటుంబం హెచ్చరించింది. ఇకపై నీచ, నికృష్ట పదజాలం వాడితే ఒక్కొక్కరి భరతం పడతామంది. ఇకపై చంద్రబాబు అనుమతి కూడా తమకు అవసరం లేదని నందమూరి కుటుంబం స్పష్టం చేసింది. అసెంబ్లీ అనేది దేవాలయంతో సమానమని భువనేశ్వరి సోదరి లోకేశ్వరి అన్నారు. సమస్యలను చర్చించి పరిష్కరించే సభలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఇష్టం వచ్చినట్టు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదని హెచ్చరించారు. నందమూరి తారక రామారావు కోడలు వసుంధర మాట్లాడుతూ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై వారి ఇంటి ఆడపిల్లలే సమాధానం చెప్పాలన్నారు. (మిగతా 2లో..)

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
TV MASTER KEY NEWS FOR EQUALITY
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org



## పొన్నూరులో శానిటేషన్ డ్రైవ్

పొన్నూరు నవంబర్ 20(ప్రజా పాలన ప్రతినిధి) : పొన్నూరు మునిసిపల్ పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ నుండి మార్కెట్ వరకు శనివారం కమీషనర్ డాక్టర్ %చీ% .రాధ ఆధ్వర్యంలో శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. మురుగు కాలువల్లో సిల్ట్ తొలగించారు. రోడ్డు ఆక్రమణలు గురికాకుండా తోపుడు బండ్ల వారికి కొన్ని సూచనలు చేశారు. టీ స్టాల్స్ , హొటల్స్ తనికీ చేసి కూరగాయల మార్కట్ నందు రోడ్ల పై వున్న ఆకుకూరల తోపుడు బండ్ల ను తీసివేయాలని ఆదేశించారు. రోడ్లు ఆక్రమించిన, రోడ్లపై వ్యర్థాలు పడవేసిన చట్టపరమైన పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సీబీఎస్ఈకి 1,092 స్కూళ్లు ఎంపిక

(మొదటి పేజీ తరువాయి)

రాసేలా ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఏడో తరగతి నుంచి అమలు చేయాలని ముందు నిర్ణయించారు. అయితే సీబీఎస్ఈ అఫిలియేషన్ ప్రక్రియ కొనసాగుతుండడం, ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడచిపోతుండడంతో వచ్చే ఏడాది నుంచి అంటే ఎనిమిదో తరగతి నుంచి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయనున్నారు.

**కేజీబీవీలకు అగ్రస్థానం**

తొలి విడతగా సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వంలోని 10 విభాగాల యాజమాన్యాల పరిధిలో ఉన్న వివిధ స్కూళ్లను ఎంపిక చేశారు. వీటిలో నిరుపేద, అనాథ బాలికలు విద్యనభ్యసిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలకు ప్రాధాన్యమిచ్చారు. ఆ తర్వాత ఏపీ మోడల్ స్కూళ్లు, వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నడిచే గురుకుల స్కూళ్లు, మున్సిపల్ స్కూళ్లు, జెడ్పీ, ప్రభుత్వ స్కూళ్లను ఎంపిక చేశారు.

**అత్యధికంగా అనంతపురం జిల్లాలో..**

సీబీఎస్ఈ విధానం తొలి విడత అమలుకు సంబంధించి ఎంపిక చేసిన స్కూళ్లలో అత్యధికం అనంతపురం జిల్లాలో ఉన్నాయి. ఈ జిల్లాలో 137 స్కూళ్లను ఎంపిక చేయగా రెండో స్థానంలో కర్నూలు (128) మూడో స్థానంలో ప్రకాశం (94) ఉన్నాయి.

## ట్రూఅప్‌కు తాత్కాలిక బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్), ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) సమర్పించిన రూ.7,224 కోట్ల ట్రూ అప్ చార్జీల పిటిషన్ల ఆధారంగా ఏపీఈఆర్సీ రూ.3,669 కోట్ల వసూలుకు ఆగస్టులో అనుమతినిచ్చింది. సెప్టెంబర్, అక్టోబరు నెలల బిల్లుల్లో ఆ మేరకు డిస్కంలు చార్జీలు విధించాయి. వీటిపై పలు న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తడంతో ఏపీఈఆర్సీ తన ఉత్తర్వులను నిలిపివేసి మళ్లీ విచారణ చేపట్టింది. అక్టోబర్ 19న ఒకసారి, నవంబర్ 1న మరోసారి అభిప్రాయ సేకరణ జరిపింది. ఇంకా నిర్ణయాన్ని ప్రకటించలేదు. దీంతో డిస్కంలు నవంబర్ నెల బిల్లు.. అంటే అక్టోబర్ నెల వినియోగానికి ట్రూ అప్ చార్జీలు వేయలేదు. ఫలితంగా రెండు డిస్కంల పరిధిలోని దాదాపు 1.27 కోట్ల విద్యుత్ వినియోగదారులకు ఏపీఈపీడీసీఎల్ పరిధిలో యూనిట్‌కు రూ.0.45 పైసలు, ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో రూ.1.27 పైసలు చొప్పున చార్జీలు తగ్గాయి. సాధారణ వినియోగానికే బిల్లు పడింది.

ఈ నెల 24న మరోసారి విచారణ

మరోవైపు 2019–20 ఆర్థిక సంవత్సరానికి ఏపీఈపీడీసీఎల్ రూ.701.28 కోట్లు, ఏపీఎస్పీడీసీఎల్ రూ.1,841.58 కోట్లు చొప్పున మొత్తం రూ.2,542.86 కోట్ల ట్రూ అప్ చార్జీల వసూలుకు అనుమతి కోరుతూ ఏపీఈఆర్సీకి పిటిషన్లు దాఖలు చేశాయి. అదే విధంగా 2014–15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018–19 మధ్య రూ.528.71 కోట్ల ట్రాన్స్‌మిషన్ బిజినెస్ ట్రూ అప్ చార్జీల వసూలు పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీట్రాన్స్‌కో) సమర్పించింది. వీటన్నిటిపైనా ఏపీఈఆర్సీ ఈనెల 24న ప్రజాభిప్రాయసేకరణ చేపట్టనుంది. వీటితో కలిపి, ఇప్పటికే విచారణ పూర్తయిన ట్రూ అప్ చార్జీల్లో ఎంత వసూలు చేయాలనేది ఏపీఈఆర్సీ నిర్ణయంపై అధారపడి ఉంది.

## పాడేరు ఐటీడీఏ ఈఈపై ఏసీబీ దాడులు

అమరావతి/సాక్షి, విశాఖపట్నం : గిరిజన సంక్షేమ శాఖ అధికారిపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) శనివారం దాడులు నిర్వహించింది. పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ) కాట్రెడ్డి వెంకటసత్యనగేష్‌కుమార్‌పై అక్రమాస్తులపై ఫిర్యాదు రావడంతో ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. దీనికి సంబంధించిన వివరాలపై ఏసీబీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. విశాఖతో పాటు మూడు ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు కొనసాగాయి. విశాఖ, అనకాపల్లిలోని నగేష్‌కుమార్ ఇళ్లు, పాడేరులోని కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో నగేష్‌కుమార్, ఆయన కుటుంబ సభ్యుల పేరుతో రెండు ఫ్లాట్లు, 9 ఇళ్ల స్థలాలు, 6.50 ఎకరాల సాగు భూమి, రెండు కార్లు, నగదు, బంగారు, వెండి వస్తువులను గుర్తించారు. వాటి విలువ రూ.2,06,17,622 ఉంటుందని అంచనా వేశారు. మొత్తంగా ప్రాథమిక దర్యాప్తులో ఆదాయానికి మించి రూ.1,34,78,180 ఆస్తులు కలిగి ఉన్నట్టు గుర్తించారు. బ్యాంకు లాకర్లను తెరవాల్సి ఉంది. ఆయనపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ ప్రధాన కార్యాలయం పేర్కొంది.

# అసెంబ్లీ లో జరిగిన సంఘటన మాయని మచ్చ

పొన్నూరు: నవంబర్20( ప్రజా పాలన ప్రతినిధి) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో అసెంబ్లీలో జరిగిన సంఘటన ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని పొన్నూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన రాజకీయం ఉద్దండుడు అన్నారు. చంద్రబాబు దంపతులను అసభ్య పదజాలంతో దూషించడాని తీవ్రంగా ఖండిస్తున్నాంమన్నారు. ఈ సంఘటన అసెంబ్లీ చరిత్రలో ఒక



చీకటి రోజు గా భావిస్తున్నాం అన్నారు. చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి పై అసభ్యకరంగా మాట్లాడడం దురదృష్టకరం సంఘట అని ఆవేదన చెందారు.మంత్రి పేర్ని నాని వైసిపి శాసన సభ్యులు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమార్తె ను అసంబ్లీ లో ఎవరు ఏమి అనలేదని. కావాలని చంద్రబాబు నాయుడు డ్రామాలాడుతున్నారని మాట్లాడటం వాళ్ల దిగజారుడు తనానికి నిదర్శనం. సాక్షాత్తూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో మా వాళ్ళ చంద్రబాబు మాట్లాడిన దానికి స్పందించి ప్రతిస్పందనగా మాట్లాడారని. ఎమ్మెల్యే రోజా చంద్రబాబు నాయుడు కంటతడి పెట్టటం నాకు ఆనందంగా ఉందని మాట్లాడితే దానికి ఏమి సమాధానం చెబుతారన్నారు. జగన్ రెడ్డి ఒక పథకం ప్రకారం అసెంబ్లీలో చంద్రబాబు నాయుడుని ఆయన భార్యను అవమానించాలనిపథక రచన చేశారే తప్ప కాకతీయంగా జరిగింది కాదు . జగన్మోహన్ రెడ్డి గతంలో చంద్రబాబు నాయుడిని ప్రజల సమక్షంలో బంగాళాఖాతంలో వేయాలని చంద్రబాబు నాయుడుని ఉరి తీయాలని మాట్లాడిన మాటలు పొన్నూరు శా స న స బ. ్ య ల ం మర్చిపోయినట్లున్నారు. ఒకవేళ జగన్మోహన్ రెడ్డి ని తెలుగుదేశం పార్టీ నాయకులు ఏమైనా అంటే మీరు కూడా తెలుగుదేశం పార్టీ నాయకులను అనా లే తప్ప ఇంట్లో వున్న ఆడ వారిని చట్టసభలలో కించపరిచే విధంగా మాట్లాడటం ఎంతవరకు సబబు. అంతేకాకుండా మీ కార్యకర్తల చేత చంద్రబాబు నాయుడు గారి దిష్టిబొమ్మను తగలబెట్టించటం మీ యొక్క నీచ సంస్కృతికి నిదర్శనం. మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఛీ కొడుతున్న ఇంకా వైసీపీ నాయకులకు బుద్ధి రాలేదు. వాళ్ళ చేసింది కరెక్ట్ అని, ప్రజలను మభ్య పెట్టే విధంగా అసత్య ప్రచారం చేసుకొని శునక ఆనందం పొందుతున్నారు . ఇక ముందు ఇటువంటి చర్యలు పునరావృతం అయితే తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అని విలేకరుల సమావేశంలో ఏఎంసీ మాజీ అధ్యక్షుడు మాదాల వెంకటేశ్వరరావు పొన్నూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల సాంబశివరావు బొర్రు రామారావు , పఠాన్అహ్మద్ ఖాన్ , టి లక్ష్మీనారాయణ చౌదరి , నన్నపనేని ప్రభాకర్ రావు, ఎండి గౌస్ , అమ్మిశెట్టి వీరబాబు , ఫైరాజ్ ఖాన్ మద్దిన మల్లికార్జున , షేక్ బాజి సాహెబ్ , తదితరులు పాల్గొన్నారు

# తక్షణ సాయం రూ.5 లక్షలు

(మొదటి పేజీ తరువాయి)



చెయ్యేరు ముంపు గ్రామాల ప్రజలకు నిత్యావసర సరుకులు ఉచితంగా అందించాలి. పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికే కాకుండా ఇళ్లల్లోకి నీరు చేరిన ప్రతి కుటుంబానికి రూ.2 వేల ఆర్థిక సాయం తక్షణమే అందించాలి.

అన్నమయ్య, పింఛా ప్రాజెక్టుల సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలి. ఇందుకు సంబంధించి డీపీఆర్‌లు సిద్ధం చేయాలి. కడప నగరంలో బుగ్గవంక పరిధిలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి. కడప నగరాన్ని ముంపు నుంచి రక్షించేందుకు రూ.68 కోట్లతో స్వామ్ వాటర్ డ్రైయిన్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలి. విద్యుత్, తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలి.

వివిధ మునిసిపాల్టీల నుంచి ఇప్పటికే రప్పించిన 500 మంది సిబ్బందితో కలిసి తిరుపతి పట్టణంలో వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి. వీధుల్లో, డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను వెంటనే తొలగించాలి.

తిరుపతిలో డ్రైనేజి వ్యవస్థపై మాస్టర్ ప్లాన్ రూపొందించి తగిన చర్యలు తీసుకోవాలి. వరద తగ్గగానే పంట నష్టంపై అంచనాలు రూపొందించి రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలి. సహాయక శిబిరాలకు రాకున్నా.. ముంపునకు గురైన ఇళ్లకు వెంటనే ఆర్థిక సహాయం చేయాలి. శిబిరాల నుంచి తిరిగి ఇంటికి వెళ్లే సందర్భంలో అధికారులు, యంత్రాంగం వారికి తోడుగా నిలవాలి.

ఈ పర్యటనలో హొంమంత్రి మేకతోటి సుచరిత, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సీఎం వెంట వచ్చారు. డిప్యూటీ సీఎం ఎస్‌బీ అంజద్‌బాషా, ప్రభుత్వ చీఫ్ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

సీఎం ఏరియల్ సర్వే నిర్వహించిన ప్రాంతాలు

బుగ్గవంక వాగు కారణంగా కడపలో ముంపునకు గురైన ప్రాంతాలు.

పొంగి పొర్లుతున్న పాపాఘ్ని, పెన్నా నదుల కారణంగా ప్రభావితమైన ప్రాంతాలు.

వెలిగల్లు, తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు, ముంపునకు గురైన గ్రామాలు.

పింఛ ప్రాజెక్టు, చెయ్యేరు నది కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలు.

రేణిగుంట, తిరుపతి, పేరూరు ప్రాజెక్టు, స్వర్ణముఖీ నదీ ప్రాంతాలు.

## అప్పుల కోసం మరిన్ని అప్పులు

విజయవాడ, నవంబర్ 20, :అప్పుడెప్పుడో అప్పుల అప్పారావు లేదా అలాంటి ఇంకో పేరుతో ఒక సినిమా వచ్చింది.. సినిమా పేరు ఏదైనా ఆ సినిమా కథ మాత్రం అప్పుల చుట్టూనే తిరుగుతుంది. అందులో ఆప్పారావు అనే క్యారెక్టర్' ఒక అప్పు తీర్చడం కోసం ఇంకొక అప్పు... అ ఆప్పు తీర్చడం కోసం మరొక అప్పు చేస్తూ... ఇలా అప్పుల చక్ర బంధం బాటలో ముందుకు సాగుతుంటాడు. ఇప్పుడు ఈ సినిమా ఎందుకు ప్రస్తావించవలసి వచ్చిందో వేరే చెప్పనక్కర లేదు. అవును... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇదే పంథాలో అప్పుల చుట్టూ ప్రదక్షిణ చేస్తోందనే మాట చాలా కాలంగా అంతటా వినవస్తోంది. ఇప్పుడు కొత్తగా, కేంద్ర విద్యుత్ సంస్థలకు బకాయిలు చెల్లించేందుకు,రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఇండియా (ఎస్బీఐ) అప్పుకోసం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇక విషయంలోకి వెళితే, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర గ్రామీణ విద్యుదీకరణ సంస్థ (ఆర్ఈసీ), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పీఎ?ఫసీ) లకు చాలా కాలంగా, చెల్లించ వలసిన సొమ్ములు చెల్లిచలేదు. బకాయిలు పేరుకు పోయాయి. కేంద్ర సంస్థలు ఎప్పటికప్పుడు, మర్యాద గీత దాటకుండానే రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిల సంగతి గుర్తు చేస్తూ వచ్చాయి, అయినా రాష్ట్రం ప్రభుత్వం స్పందించలేదు.ఇక చేసేది లేక, అప్పు వసులు కోసం ఆర్ఈసీ, పీఎ?ఫసీ సీఎండీలు సంజయ్ మల్హోత్రా, ఆర్ఎస్ ధిల్లాన్ మంగళవారం రాత్రి రాష్ట్రానికి వచ్చిన సంగతి తెలిసిందే. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా, ఏపీ ప్రభుత్వం నుంచి అప్పులు వసూలు కోసం కేంద్ర విద్యుత్ సంస్థల అధికారులు, రాష్ట్రానికి రావడం, అంటే ప్రభుత్వానికి మాత్రమే కాదు, రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు కూడా అవమానమే, మర్యాద తెలిసిన ముఖ్య నేతలకు అయితే మరింత అవమానం. అదెలా ఉన్నా, కేంద్ర విద్యుత్ సంస్థ అధికారులు నిన్న (బుధవారం) విజయవాడ విధ్యత్ సౌధలో సుమారు మూడు గంటల పాటు రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి, ట్రాన్స్‌కో సీఎండీ నాగులపల్లి శ్రీకాంత్, ఏపీసీపీడీసీఎల్ సీఎండీ జనార్దనరెడ్డిలతో పాటుగా సంబంధిత అధికారులతో సుదీర్ఘంగా పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఇంధన సంస్థలు చెల్లించాల్సిన రూ.2,600 కోట్ల బకాయిల గురించి కేంద్ర ప్రతినిధులు గుర్తు చేశారు. ఇవి చెల్లించకుంటే ఏపీ జెన్కోను నిరర్ధక సంస్థగా ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇందుకు రాష్ట్ర అధికారులు తాము కొత్త రుణం తీసుకుంటున్నామని.. అది మంజూరైన వెంటనే అప్పు తీర్చేస్తామని చెప్పిన వివరణతో ఆర్ఈసీ, పీఎ?ఫసీల అధికారులు సంతృప్తి చెందలేదు. అక్కడి నుంచి వారు నేరుగా సచివాలయానికి చేరుకుని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మతో అనంతరం నేరుగా ముఖ్యమంత్రి జగన్‌తో సమావేసమయ్యారు. చివరకు, కేంద్ర విద్యుత్ సంస్థల అధికారులు, చివరి అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరో అవకాశం ఇచ్చినట్లు సమాచారం. ఆర్ఈసీకి తక్షణం చెల్లించవలసిన అప్పు రూ.2500 కోట్లలో రూ.1500 కోట్లు రెండు మూడ్రోజుల్లో చెల్లించేలా ఒప్పందం కుదిరినట్లు తెలిసింది. మిగిలిన బాకీ చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్ఈసీ కొంత సమయం ఇచ్చింది. ప్రస్తుతానికి అవసరమైన రూ.1500 కోట్లను ఎస్‌బీఐ నుంచి అప్పు తెచ్చేందుకు రాష్ట్రం ప్రయత్నాలు చేస్తోందని అంటున్నారు.కాగా, రూ.1,500 కోట్లు అప్పుగా ఇచ్చేందుకు ఎస్‌బీఐ అంగీకరించినట్లు చెబుతున్నారు. అలా ఎస్‌బీఐ అప్పు ఇవ్వగానే...ఇలా ఆమొత్తాన్ని ఆర్ఈసీకి పాత అప్పు కింద చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆర్ఈసీ అప్పు తీర్చేందుకు ఎస్‌బీఐ వద్ద అప్పు చేసిన ప్రభుత్వం ఎస్‌బీఐ అప్పు తీర్చేందుకు ఇంకెవరి వద్ద చేయి చాస్తుందో ... ఏమో .. మొత్తానికి, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అప్పుల అప్పారావు, అడుగు జాడల్లో నడుస్తున్నారా .. అనే అనుమానాలు నిజమవుతున్నట్లే ఉన్నాయి.

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఏపీకి అవార్డుల పంట

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకు ముందుగా సీబీఎస్ఈకి పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదనలు పంపగా సుముఖత వ్యక్తపరిచింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం సీబీఎస్ఈ నిబంధనలకు అనుగుణంగా ఉన్న 1,092 పాఠశాలలను ఎంపిక చేసింది. మొదటి దశ కింద వీటిలో సీబీఎస్ఈ అమలుకు నిర్ణయించింది. 2024–25 విద్యా సంవత్సరంలో సీబీఎస్ఈ టెన్త్ పరీక్షలు

ఇక ఈ ఏడాది దేశంలోని పరిశుభ్ర నగరాల ర్యాంకింగ్‌లో విజయవాడకు 3వ ర్యాంక్, విశాఖపట్నానికి 9వ ర్యాంకు దక్కాయి. తొలిస్థానంలో ఇండోర్, రెండో స్థానంలో సూరత్ నిలిచాయి. ఈ విభాగంలో టాప్–10లో నిలిచిన దక్షిణాదికి చెందిన ఏకైక రాష్ట్రంగా కూడా ఏపీ ఘనత సాధించింది. అలాగే, చెత్త రహిత నగరాల విభాగంలో విజయవాడకు 5స్టార్ రేటింగ్, విశాఖకు 3స్టార్ రేటింగ్‌లు దక్కాయి. 1–3 లక్షల జనాభా విభాగంలో కడప నగరానికి 3స్టార్ రేటింగ్ వచ్చింది.

ఏపీకి ప్రత్యేక గుర్తింపు

వాటర్ ప్లస్ (వ్యర్థ జలాల రీసైక్లింగ్) సిటీ విభాగాన్ని ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టారు. తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం నగరాలు ఈ గుర్తింపు పొందాయి. ఇలా ఒక రాష్ట్రం నుంచి ఒకటి కంటే ఎక్కువ నగరాలు ఈ గుర్తింపు దక్కించుకున్న ఏపీ జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించింది.

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు

దేశంలోనే 3వ పరిశుభ్ర నగరంగా విజయవాడ గుర్తింపు పొందడంతో ఇందుకు సంబంధించిన అవార్డును రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ శనివారం ఢిల్లీలో ప్రదానం చేశారు. విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి. సంపత్‌కుమార్, విజయవాడ కమిషనర్ ప్రసన్న వెంకటేశ్, సీఎంహెచ్‌ఓ డాక్టర్ జి. గీతాబాయి రాష్ట్రపతి నుంచి ఈ అవార్డు అందుకున్నారు.

## వరద బాధితులకు అండగా నిలవండి



అమరావతి: రాయలసీమ జిల్లాలో గతంలో ఎప్పుడూ లేనంతగా వర్షాలు కురుస్తున్నందున ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకునేందుకు ఆయా ప్రాంతాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు కోరారు. వరద ప్రభావిత జిల్లాలోని పార్టీ నాయకులతో శనివారం ఆయన టెలీకాన్ఫరెన్స్‌లో మాట్లాడారని పార్టీ మీడియా విభాగం ఒక ప్రకటనలో పేర్కొంది.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వర్షాలు అధికంగా ఉన్న చోట వాగులు పొంగి, గ్రామాలు నీళ్లలో ఉన్నాయని.. ఈ ఆపద సమయంలో ఇబ్బందిలో ఉన్న వారికి అందరం చేయూతనిద్దామని నాయకులకు సూచించారు. ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలు చేయడానికి వేగంగా స్పందించాలని డిమాండ్ చేశారు. వర్షాలకు కూలిపోయే అవకాశం ఉన్న ఇళ్లను అధికారులు ముందుగా గుర్తించి, అలాంటి ఇళ్లలో ఉండేవారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని కోరారు.

## డిసెంబర్ 14న ఆర్టీసీ ఎన్నికలు

అమరావతి: ఏపీఎస్ ఆర్టీసీలో ఎన్నికల సమీకరణలు రసవత్తరంగా మారుతున్నాయి. ఆర్టీసీలోని క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ (సీసీఎస్) పాలక మండలి ఎన్నికలు డిసెంబర్ 14న జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీకి దిగిన ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ)కు ఏపీ పీటీడీ ఆఫీస్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఓస్వా) మద్దతును ప్రకటించింది. ఈ మేరకు శనివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు ఓస్వా రాష్ట్ర అధ్యక్షుడు ఐఎల్ నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. శివప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 14న జరుగుతున్న సీసీఎస్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 129 డిపోలు, యూనిట్లు, ఆఫీసు కార్యాలయాల్లో పనిచేసే పీటీడీ ఆఫీస్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేన్ (ఓస్వా) సభ్యులు అంతా ఏపీ పీటీడీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ)కు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈయూ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు జేఏసీగా రాష్ట్రవ్యాప్తంగా జరిపిన అన్ని పోరాటాల్లోనూ ఓస్వా భాగస్వామ్యం ఉందని పేర్కొన్నారు. 2017 వేతన సవరణ ఒప్పందంలో 25 శాతం తాత్కాలిక ఫిట్మెంట్ సాధించుకున్నామని, సిబ్బంది పదోన్నతుల కోసం పోరాడామని తెలిపారు.



## ఉద్యమంతోనే రైతుల విజయం

నరసాపురం, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని ఢిల్లీలో 353 రోజులపాటు పోరాటంచేసి కేంద్ర ప్రభుత్వ మెడలువంచి విజయం సాధించిన రైతులను అభినందిస్తూ రైతు, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి రైతుల విజయానికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు కౌలు రైతుసంఘం జిల్లా నాయకులు కౌరు పెద్దిరాజు, రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం భారతదేశ రైతాంగానికి ప్రజానీకానికి నష్టంచేసే 3 నూతన వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకురావడం జరిగిందనీ ఈచట్టాల వల్ల వ్యవసాయం కార్పొరేటీకరణ జరిగి భారత రైతాంగానికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు. మరోపక్క దేశంలో ప్రజానీకానికి ఆహారభద్రతకు కూడా నష్టం వాటిల్లుతుందని ఇలాంటి చట్టాలు దేశానికి ప్రమాదకరమని చెప్పినా మోడీ ప్రభుత్వం చాలా నియంతృత్వంగా వ్యవహరించిందని 353 రోజులపాటు రైతులు ఎన్నో కష్ట, నష్టాలను ఎదుర్కొని పోరాటం సాగించారని ఈ పోరాటంలో మోడీ ప్రభుత్వం రైతులపట్ల కఠినంగా వ్యవహరించి రైతు ఉద్యమాన్ని అణిచి వేయాలని ప్రయత్నించిందని అంతిమంగా ప్రజా ఉద్యమాలు విజయం సాధిస్తాయనే చరిత్ర చెప్పినట్టు రైతులు విజయం సాధించారని అన్నారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని రైతులను కొనియాడారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న విషయాలపై ఆలోచించాలని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు ముచ్చర్ల త్రిమూర్తులు, తెలగంశెట్టి సత్యనారాయణ, పొన్నాడ రాము, మంచి నీలకంఠం, బి.జోగేశ్వరరావు, పొగాకు నారాయణరావు, పి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైసిపి వ్యాఖ్యలను ఖండించిన టిడిపి నాయకులు



రాజుపాలెం,నవంబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: అసెంబ్లీ సమావేశాల్లో వైకాపా శాసన సభ్యులు మాట్లాడిన తీరుకు నిరసనగా మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ రాజుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ధర్నా చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంచుల నరసింహారావురావు గారు, మాజీ మా యాప్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూజల వెంకట కోటయ్య గారు, రాష్ట్ర కార్యదర్శి భీమనేని వందన దేవి గారు, నల్లబోతుల శ్రీనివాసరావు (వాసు), అంకాల ప్రభుదాస్, వర్ల శ్రీను, వీర్ల వెంకయ్య, కణదం వెంకట్రావు, ఓర్చు శ్రీహరి, షేక్ షేక్ అల్లాబక్షు , మరస శ్రీను ,పల్లపాటి పెద్దిరాజు, గణేష్ వెంకట్రావు, బొక్క రాంబాబు, గుప్త వాసు, రామ లక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## ఆత్మ హత్య చేసుకోవాలి అనుకున్న వృద్ధురాలిని కాపాడిన ఆటో డ్రైవర్ కరిముల్లా



రాజుపాలెం, నవంబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: అనుపాలెం గ్రామానికీ చెందిన చల్లా వెంకటమ్మ %ఓ/శీ% చల్లా పిచ్చయ్య (70) పిడుగురాళ్ళ లో ఆటో ఎక్కి అనుపాలేం గుడి వద్దకు తీసుకు వెళ్లాలని కోరగా ఆటో డ్రైవర్ కరిముల్లా ఆ వృద్ధురాలిని అనుపాలెం తీసుకు వెళ్లగా వృద్ధురాలు ఆటో దిగి ఏడుస్తూ కాలువ మీదుగా వెళ్తుండగా అనుమానం కలిగి ఆ వృద్ధురాలిని వివరాలు కనుక్కోగా తనకు ఐదుగురు కొడుకులు ఇద్దరూ కూతుళ్ళు ఉన్నారని ప్రస్తుతం పిడుగురాళ్ల లోని తన మనవడి దగ్గర ఉంటున్న అని తనను చూసుకునే విషయం లో వారి కుటుంబంలో గొడవలు రావడంతో ఆత్మ హత్య చేసుకుందాం అని ఇక్కడకు వచ్చినట్టు తెలపడంతో స్పందించిన కరిముల్ల ఆ వృద్ధురాలికి నచ్చ చెప్పి ఆటో వద్దకు తీసుకు వస్తున్న తరుణంలో అటుగా వెళ్తున్న రాజుపాలెం జెడ్ పి టి సి సునీత రెడ్డి వివరాలు కనుక్కొని చలించి వృద్ధురాలిని స్వయంగా పిడుగురాళ్ల పట్టణ స్టేషన్ కు తీసుకు వచ్చారు.. పట్టణ సీఐ ప్రభాకరరావు వెంటనే సమస్యను రాజుపాలెం ఎస్ఐ అమీర్ దృష్టికి తీసుకు వెళ్లి ఆ వృద్ధురాలి కొడుకులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి ఆమెకు న్యాయం చేయాలని ఆదేశించారు.

## యం.ఆర్ డయాగ్నస్టిక్స్ విభాగంను ప్రారంభించిన మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ నవంబర్20 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోరైతుపేట (విజయవాడ -హైదరాబాద్ హైవే) నందు శనివారం ఉదయం కె.యం.ఆర్ యూనివర్సల్ హాస్పి టల్ లోని కె.యం.ఆర్ డయాగ్నస్టిక్స్ విభాగంను మా జీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రారంభించ డం జరిగినది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కె. యం.ఆర్ యూనివర్సల్ హాస్పిటల్ నందు అన్ని రక ముల వైద్య సదుపాయాలు నందిగామ ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు రానున్న రోజులలో నందిగామ మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుకొంటూ కె.యం.ఆర్ యూనివర్సల్ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలుతెలియజేసారు.ఈ కార్యక్రమములో తెదేపా నేతలు పాల్గొన్నారు

## చంద్రబాబు కుటుంబసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు దారుణం: మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ,నవంబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబసభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గుడివాడ టిడిపి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయం నుండి ఎన్.టి.ఆర్ స్టేడియం వరకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్టేడియం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కొడాలి నానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.నిన్న అసెంబ్లీలో ఎన్టీఆర్ కుమార్తెకు జరిగిన అవమానానికి ఎన్టీఆర్ విగ్రహం పాదాలను పట్టుకుని క్షమాపణ కోరారు. అనంతరం స్థానిక నెహ్రుచౌక్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపాట్టారు. ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొడాలి నాని, వంశీలు స్థాయిని మరిచి మాట్లాడుతున్నారన్నారు. ఎన్టీఆర్ కుటుంబం ద్వారానే నాని, వంశీలు రాజకీయాల్లోకి వచ్చి వాళ్ళనే విమర్శించం సిగ్గుచేట్టుటాన్నారు. మద్యం, ఇసుక, పేకాట నిర్వహించి వైసిపి పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. పజా సమస్యల అసెంబ్లీలో చర్చించకుండా ప్రతి పక్షనాయకుల కుటుంబంపై అనుచిత వ్యాఖలు చేసి తన బాబాయి హత్యను మాట్లాకుండ చేయడం కోసంమే చంద్రబాబును కవలనే కుటుంబలోని మహిళలను ఇష్టానుషారం మాట్లాడుతునరన్నారు. త్వరలోనే ప్రజలు సీఎం జగన్‌కు తగిన బుద్ధి చేప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాకర్ల సురేష్, టిఎన్ఎస్ఎఫ్ తూర్పు జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ సాయి, జిల్లా కార్యదర్శి యలమంచిలి సతీష్, టిడిపి నాయకులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దేవరపల్లి కోటి, గోవడ శివా, గుడివాడ జోన్స్, పెద్దు వీరబద్రరావు, పొట్లూరి కృష్ణారావు, శొంఠి రామకృష్ణ, అడుసుమిల్లి శ్రీనివాసరావు, కంచర్ల సుధాకర్, యార్లగడ్డ సుధరాణి, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్ వాక్సిన్‌ను పక్కదారి పట్టిస్తున్న వైద్యశాఖపై చర్యలు తీసుకోండి: బిజెపి రాష్ట్ర నాయకులు రామినేని





గుడివాడ నవంబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం కోన్ని కోట్లు వెచించి ఉచితంగా కోవిడ్ వ్యాక్సిన్ అందజేస్తుంటే వాటిని కొంత అధికారులు, సిబ్బంది పక్కదారిన పట్టించి అక్రమ అమ్మకాలు నిర్వహిస్తున్నరని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామినేని వెంకటకృష్ణ, గుత్తికొండ శ్రీరాజబాబులు తీవ్రస్థాయిలో విమర్శించారు. శనివారం స్థానిక బిజెపి కార్యలయంలో ఏర్పాటు చేసిన విల్లేకర్లు సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పనితీరు ఎంతో దారుణంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కోవిడ్‌తో మరణించిన వారికి అర్థికసహయం అందజేయడం జరుగుతుందన్నారు. అయితే కోవిడ్‌తో మరణించినప్పటికి వారికి మరణధృవీకరణ ప్రతాలు ఇవ్వకండా కేంద్ర ప్రభుత్వం అందిచిన నిధులు పక్కదారిని వాడుకునేందుకు చూసుందన్నారు. కోవిడ్ వాక్సిన్ 2వ డోస్ వేయకండానే ఎంతో మంది ఫోన్‌లకు వాక్సిన్ వేసినట్లు సర్టిఫికెట్లు రావడం మోసం చేయడం కాదన్నారు. నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో అధికారపార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు చంద్రబాబు కుటుంబసభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటాన్నారు. ప్రధాని నరేంద్రమోడి తీసుకు వచ్చిన చట్టాలను, రైతులు చేస్తున్న పోరాటాని చూసి రైతు వేతిరేక బిల్లును వెన్నక్కి తీసుకున్నట్లు ప్రకటించడం హర్షనీయమన్నారు. మన రాష్ట్రంలో కూడ రాజదాని విషయంలో రైతులు చేస్తున్న పోరాటాన్ని చూసి ముఖ్యమంత్రి 3రాజాదానులు బిల్లును వెన్నక్కి తీసుకోవలని, వాక్సిన్ వేయకుండ వేసినట్లు చేస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవలని లేని పక్షంలో బిజెపి అధ్వర్యంలో పోరాటం చేయడం జరుగుందని హెచ్చారించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు శనంకాయల లీలాకుమారి, సూరే గాంధీ, వల్లపర్ల వెంకటేశ్వరరావు, అంగడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కవిద్యార్థి గ్రంథాలయంను ఉపయోగించుకోవాలి

### ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సిహెచ్ కుటుంబ రాజు



ఉయ్యూరు, ప్రజాపాలన ప్రతినిధి : 54వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి క్రిష్ణారావు అధ్యక్షుతన ఏర్పాటు చేసిన ముగింపు సభలో ముఖ్య అతిధిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సి హెచ్ కుటుంబరాజు మాట్లాడుతూ ఉయ్యూరు శాఖా గ్రంథాలయంను విద్యార్థులు పాఠకులు విరివిగా ఉపయోగించుకోవాలని వార్తా పేపర్స్ తో పాటుగా పుస్తకాలు చదవాలని గ్రంథాలయంకు ఎల్లప్పుడూ లయన్స్ క్లబ్ ద్వారా సహకరించడం జరుగుతుంది అని తెలియచేసారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బళ్ళారి చిట్టిబాబు మాట్లాడుతూ రీడింగ్ ఎబిలిటీ నేటి విద్యార్థులు అలవాటు చేసుకోవాలి తెలిపారు .దళిత ఐక్య వేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులు గ్రంథాలయ పఠనం ద్వారా ఉన్నత స్థానాలు పొందాలని నేటి ఉన్నతాధికారులు అందరూ ఒకప్పుడు గ్రంథాలయంలో గంటలు తరబడి చదివారే అని తెలిపారు . మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉయ్యూరు శాఖా అధ్యక్షుడు తిరుమలశెట్టి వాసు మాట్లాడుతూ విద్యార్థులుకు శుభాకాంక్షలు తెలియచేస్తూ తమ సంస్థ తరుపున పేద మెరిట్ విద్యార్థులుకు సహాయం చేస్తాము అని హామి ఇచ్చారు .అనంతరం వారోత్సవాలులో భాగంగా వివిధ పోటిలలో గెలుపొందిన బాలబాలికలుకు బహుమతి ప్రధానం చేసారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ కిషోర్ ,వైఎస్ఆర్ సిపి నాయకులు కొక్కిరిగడ్డ ప్రదీప్ ,గ్రంథాలయ సిబ్బంది స్రవంతి ,షంషాద,సోని,మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు .

## నివేదికలు కాదు పంట నష్టంపై సత్వర సాయం అందించండి

### రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు



కొత్తపేట, (ప్రజాపాలన ప్రతినిధి) : అకాల వర్షాలు ,అల్ప పీడనం కారణంగా పంట చేలు ముంపుకు గురయ్యాయి. అంది వచ్చే పంట నీటి పాలైందని కొత్తపేట నియోజకవర్గంలో వందల ఎకరాలులో పంట దెబ్బతిందని రైతులును ప్రభుత్వం ఆదుకోవాలని బండారు సత్యానందరావు కోరారు. ఆత్రేయపురం మండలంలో ముంపుకు గురైన పంట పొలాలను సందర్శించి రైతులు నుండి నష్టం వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రేయపురం మండలపార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు(గబ్బర్ సింగ్), కొత్తపేట మండలపార్టీ అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీను, తోటకూర సుబ్బరాజు, కాయల జగన్నాథం, చిటికెన సత్యనారాయణ, పల్లికొండ వజ్రకుమార్,జానా అంజనేయులు జుజ్జవరపు శ్రీహరి, మెడతడకల శ్రీహరి,తోట రజని,రవిచంద్ర, కవల సత్తిబాబు, శ్రీనురాజు, నాగరాజు, మజ్జి సూరిబాబు,కరుటూరి వరప్రసాద్, ఆశీర్వాదం, కొప్పుల సత్యనారాయణ, కనుమూరి బాబు మరియు తెలుగుదేశం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## డివిజన్‌లో నూతనంగా 03 కేసులు నమోదు: ఆర్‌డివో శ్రీనుకుమార్



గుడివాడ,నవంబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: గుడివాడ డివిజన్‌లో 03 కేసులు నమోదు అయినట్లు ఆర్‌డివో జి.శ్రీనుకుమార్ తెలిపారు. శనివారం స్థానిక డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ గుడివాడ డివిజన్‌లో కరోనా కేసులు 03 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. గుడివాడటౌన్‌లో 02, కలిదిండి 01 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

## విద్యాభివృద్ధికి గ్రంధాలయాలు సోపానాలు: ఎఎన్ఆర్ కళాశాల కార్యదర్శి అప్పారావు



గుడివాడ నవంబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: విజ్ఞానాభివృద్ధికి, విద్యాభివృద్ధికి సోపానాలు అని అక్కినేని నాగేశ్వరరావు కళాశాల పాలకవర్గ కార్యదర్శి కె.ఎస్ అప్పారావు అన్నారు. శనివారం స్థానిక షాగులాబ్‌చంద్ ప్రధమశ్రేణి శాఖ గ్రంధాలయంలో వారోత్సవాల ముగింపు సందర్భంగా వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి కె.రమాదేవి,రాజీవ్‌కుమార్ జీవావత్, వి.వి రాఘవాచారి, భాగవతుల ఉమాహేశ్వరి, కోదండపాణి, అవిర్నేని వెంకటేశ్వరరావు, డిఆర్.బి ప్రసాద్, గ్రంధాలయ సిబ్బంది పి.శాంతి, పి.రవిచంద్ర, ఆశాజ్యోతి, వి.సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కరీమున్నీసా పార్థివదేహానికి నివాళు లర్పించిన నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్



విజయవాడ నవంబర్ 20 ప్రజా పాలన ప్రతినిధి:విజ యవాడలో ఎమ్మెల్సీ కరీమున్నీసా గుండెపోటుతో మృతిచెందడంతో శాసనసభ్యులు డాక్టర్ మొండితో క జగన్ మోహన్ రావు పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అ నంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్ర గాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేటర్ స్థాయి నుండి ఎమ్మెల్సీ స్థాయికి ఎదిగిన సోదరి కరీమున్నీసా మృతి చెందటం బాధ కలిగించిందని ,నిన్న జరిగిన శాసనమండలి చై ర్మన్ ఎన్నికలో కూడా ఎంతో ఉత్సాహంగా కనిపించా రని ,ఆమె మరణ వార్త విని దిగ్భ్రాంతి చెందానని తె లిపారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB — SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 21, నవంబరు 2021


## రాజ్యం మెడలు వంచిన రైతు

ప్రజాసానుకూలత, ప్రజావ్యతిరేకత అన్నవే ప్రజాస్వామ్యంలో పాలకుల విధాన నిర్ణయాలను ప్రభావితం చేసేవి. మానవేతిహాస గమనంలో, అట్టడుగు మట్టిమనుషుల్లో పుట్టి ఎదిగిన ప్రజా ఉద్యమాలు చరిత్ర గతినే మార్చిన సందర్భాలు కొల్లలు! భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఓ గొప్ప విజయాన్ని దేశ రైతాంగోద్యమం ఇవాళ సాధించింది. ఎన్నో ఏళ్ల నుంచి, అందునా దశాబ్ద కాలంగా పలు సమస్యలతో నలుగుతున్న ఈ దేశ రైతాంగం, ఏడాదికిపైబడి బలిదానాలతో సాగిం చిన పోరాటం చరిత్రలో నిలిచిపోయే గెలుపు నమోదు చేసింది.పాలకపక్షాలెంత బలోపేత శక్తులైనా, ఆధునిక శాస్త్ర సాంకేతికతతో ఎన్ని మాయోపాయాలు చేసినా... రాజ్యాంగబద్ధమైన తమ హక్కులను ఉద్యమించి సాధించుకోవచ్చని రైతులు నిరూపించిన ఘట్టం కార్తీక పౌర్ణమినాడు ఆవిష్కృతమైంది. ఈ శరత్కాల వెన్నెల.. పోరాటాల బాట పట్టిన వ్యవసాయ రంగానికో కొత్త ఆశా రేఖ! వివాదాస్పద మూడు వ్యవసాయ చట్టాల ఉపసంహరణకు నిర్ణయించినట్టు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టాల రద్దు ప్రక్రియ చేపడతామన్నారు. జరిగిన పరిణామాలకు దేశప్రజలను ప్రధాని క్షమాపణలు కోరి, ఔన్నత్యం చాటారు.దేశ వ్యవ సాయ రంగాన్ని ఈ చట్టాలు మలుపుతిప్పుతాయని, విస్తృత సంస్కరణల్లో భాగమై రైతును రాజు చేస్తాయని, ఎత్తివేసే ప్రసక్తేలేదని... ఇంతకాలం నమ్మబలుకుతూ వచ్చిన పాలకపక్ష వాదనలు గాలికి పోయాయి. రైతు మరింత నలుగుతాడని, వ్యవసాయం, ఆహారోత్పత్తి–సరఫరా అన్నీ గంపగుత్తగా ఇక మార్కెట్‌ను శాసించే కార్పొరేట్ శక్తుల గుప్పిట్లోకి జారిపోతాయనే చట్టాల రద్దు కోరిన ఉద్యమ కారుల మాట సత్యమై నిలిచింది. దేశ రాజధాని ఢిల్లీలో, సరిహద్దుల్లో రహదారుల దిగ్బంధనంతో సాగించిన రైతాంగ ఉద్యమం ఎన్నో కడగండ్లను చూసింది. పోలీసు కాల్పులు, లాఠీ చార్జీలు, అక్కడ క్కడ చెలరేగిన అల్లర్లు, ప్రమాదాలు, ఇతరత్రా రేగిన హింస... ఏదైతేనేం, ఈ ఉద్యమ గర్భంలో దాదాపు 700 మంది ప్రాణత్యాగాలు న్నాయి.వాటికెవరు బాధ్యత వహిస్తారు? ఉద్యమ నాయకు లతో కేంద్రం సంప్రదింపులు, రాజకీయ పక్షాల సమాలోచనలు, సుప్రీంకోర్టు జోక్యం కూడా సమస్య పరిష్కరించి, నేరుగా న్యాయం అందించలేకపోయాయి. చివరకు, ప్రజావ్యతిరేకత నాడి పాలకు లకు దొరికాక, అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ముంగిట్లో, పార్లమెంటు శీతాకాల భేటీ సమీపి స్తుంటే ఉన్నట్టుండి పరిష్కారం దొరకటమే బాధాకరం. చట్టాల్ని వ్యతిరేకించే వారినే కాక మద్దతు దారుల్నీ ఇది విస్మయపరచింది. ఈ తెలివిడి ఆనాడే ఉంటే, ఇన్ని అనర్థాలు జరిగుండేవి కాదనే వాదన 'పాలకూర కట్ట దొంగిలించిన నాడే....' సామెతను గుర్తుకు తెస్తోంది.శ్రమదమాదులకు ఓర్చి, వ్యూహాలను మార్చి, ప్రాణ త్యాగాలకు నిలిచి.. రైతులు సాధించిన గొప్ప గెలుపును తక్కువ చేయడం కాదు గానీ, ఇదే రైతాంగ సంపూర్ణ విజయం కాదు. ప్రమాదం పొంచే ఉంది! మౌలిక సమస్యలైన విత్తనం, రుణం, దిగుబడి, ధర, కొనుగోలు, మార్కెట్ వంటి అంశాల్లో సమస్యలు అపరిష్కృతమే! ఇందులో ఎన్నో సైద్ధాంతిక వైరుధ్యాలు, మతలబులు, ఏకాభి ప్రాయం కుదరని అంశాలూ ఇమిడి ఉన్నాయి. రైతాంగం యావత్తు ముక్తకంఠంతో వద్దు మొర్రో అన్న చట్టాల్ని రద్దు చేసే తాజా వెనుకడుగు పాలకుల అవసరాల రీత్యా వచ్చిందే! వారి వ్యావ సాయిక ఆలోచనల్లో మార్పు ఫలితం కాదు.గొప్ప సంస్కరణలు తీసుకువస్తూ కూడా, రైతుల్లో ఒక వర్గానికి అవగాహన కలిగించలేకపోయామని ప్రధాని చెప్పిన మాటలు కీలకం! విడమర్చి చెప్ప డంలో విఫలమయ్యామన్నారే తప్ప రైతాంగం చెబు తున్నట్టు అవి వారి వ్యతిరేక విధానాలని అంగీ కరించలేదు. అందుకే, చట్టాలు వెనక్కి మళ్లినంత మాత్రాన, ఇవే అంశాలు ఇంకో రూపంలో వచ్చే ప్రమాదం లేదని నిశ్చింతంగా ఉండలేమని ఉద్య మకారులంటున్నారు. రైతాంగ అప్రమత్తతే అవసరం! ఢిల్లీ చుట్టూ అల్లుకున్న రైతాంగ ఉద్యమంలో బలంగా ఉన్న పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అసెంబ్లీలకు ఎన్నికలు రానున్నాయి.ఈ ఉద్యమ వాతా వరణం ప్రజావ్యతిరేకతకు భూమిక ఏర్పరిస్తే, రాబోయే ఎన్నికల్లో తమ పరిస్థితి ఏమిటి? అన్న ఆందోళనే, ఒక అడుగు వెనక్కి వేయించిన యుద్ధ వ్యూహంగా అభివర్ణిస్తున్నారు. నిజంగా చిత్తశుద్ధే ఉంటే ఉన్నతస్థాయి కమిటీ వేయాలి. సంబంధీకులను భాగస్వాముల్ని చేసి, సమస్యలకి సామరస్య పూర్వక%--%శాశ్వత పరిష్కారాలు కనుక్కోవాలి. అప్పుడే రైతులది సంపూర్ణ విజయం.మొక్కవోని దీక్షతో రైతులు సాగించి, ఫలితం సాధించిన ఉద్యమం కేంద్ర పాలకపక్షానికే కాకుండా కాంగ్రెస్‌తో సహా పలు రాజకీయ పార్టీలకూ గుణపాఠమే! కేంద్రంలో విపక్షమైన కాంగ్రెస్ తన వ్యిధానాలపై పునరాలోచన చేయాలి. ప్రపంచ దృష్టినాకర్షించిన రైతాంగ ఉద్యమంలో కాంగ్రెస్ గానీ, మరో ఇతర పార్టీగానీ ఎందుకు భాగం కాలేకపోయాయి? ఏ రాజకీయ పక్షాన్నీ తమ వేదికల పైకి ఉద్యమనాయకత్వం రానీయలేదు. ఇందుకు రెండు బలమైన కారణాలు. ఒకటి, రాజకీయ పార్టీలు తమ ప్రయోజనాలు పిండుకునేందుకే యత్నిస్తాయి. ఉద్యమ ఉధృతిని అది తగ్గిస్తుంది.రెండు, వ్యవసాయరంగ మౌలిక సమస్యలపై విపక్ష పార్టీల ఆర్థిక%--% సామాజిక%--%రాజకీయ విధానాలు భిన్నమైనవేమీ కావు. ఈ విషయంలో అన్ని పాలకపక్షాలూ 'ఒకే తాను ముక్కలు' అన్న భావన రైతాంగ నాయకత్వానికుంది. ప్రజాపక్షం వహించడమే పార్టీల ఎజెండా కావాలి. ప్రజాభిప్రాయమే పాలనా నిర్ణయాలకు ప్రాతిపదిక కావాలి. అప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుంది, బలపడుతుంది.

## కర్షక, కార్మిక, ప్రజా వ్యతిరేక మోడీ విధానాలను నిరసిద్దాం



పేద, బలహీన వర్గాలకు తక్కువ టారిఫ్‌తో అందించబడుతున్న విద్యుత్ సౌకర్యాన్ని మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన నిలుపుదల చేయించేందుకు పూనుకుంది. పదకొండు రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించినా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ చట్టాన్ని తెచ్చింది. లక్షల, కోట్ల రూపాయల ప్రజాధనంతో అభివృద్ధి చేయబడిన విద్యుత్ రంగ సంస్థలను కారుచౌకగా అదానీ వంటి కార్పొరేట్లకు కట్టబెట్టుతోంది. రైతులకు కనీస మద్దతు ధరలు ఇచ్చేందుకు ఏమాత్రం కృషి చేయలేదుగాని... ఉచిత వ్యవసాయ విద్యుత్, పేద వర్గాల గృహ విద్యుత్ రాయితీల మొత్తాలను ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలనే నిబంధనలు మాత్రం పెట్టింది. దీని వలన ప్రత్యేకంగా మన రాష్ట్రంలో రైతాంగానికి, పేదలకు అత్యంత తీవ్ర నష్టం వాటిల్లుతుంది.నానాటికీ పెరిగే ఖర్చులు, గిట్టుబాటు కాని మద్దతు ధరలతో... పంట రుణాలు, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు అందక... రైతులు ఇప్పటికే సతమతమవుతున్నారు. భారత రాజ్యాంగం లోని ఫెడరల్ స్ఫూర్తికి గండికొడుతూ, పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘించి మరీ సన్నకారు, చిన్న, కౌలు రైతుల పాలిట ఉరితాళ్ళు కాగల మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది నరేంద్ర మోడీ ప్రభుత్వం. వాటి పర్యవసానాలు అనుభవం లోకి వస్తున్నాయి. ఇప్పుడున్న ప్రభుత్వ, ప్రైవేట్ మార్కెట్ యార్డులను, వ్యవస్థలను నిర్వీర్యపరుస్తూ అంబానీ, రిలయన్స్, అదానీ ఫార్చ్యూన్, మెట్రో, మోర్ వంటి బడా కార్పొరేట్ సంస్థలకు ఎమ్.ఎస్.పి తో నిమిత్తం లేకుండా ఆరుగాలం కష్టించి పండించిన ఉత్పత్తులను విధి లేక తక్కువ ధరలకు అమ్ముకోవలసిన దుస్థితి కలుగుతోంది. 175 లక్షల టన్నుల ఎఫ్.సి.ఐ. గోదాములను, 35 లక్షల టన్నుల సి.డబ్ల్యు.సి. గోదాములను ప్రైవేట్ వారికి కట్టబెడుతుండటమేకాక, రైతుల నుండి పంటలను ప్రత్యేకంగా ధాన్యాన్ని సేకరించేందుకు ఇటీవల కేంద్రం కొత్త నిబంధనలను తెచ్చి, రైతాంగానికి అయోమయ స్థితిని కల్పించింది. దీనికి తోడు ఇప్పటికే ఆర్థికంగా అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్న మన రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ధాన్యాన్ని తానే కొంటానని చెబుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పలు హామీలు అమలుకాని అనుభవాలు వున్నాయి. రబీ పంటకు సంబంధించిన పైకం నెలలు గడచిపోతున్నా అందని చేదు అనుభవముంది. ఈ పరిస్థితిలో ప్రస్తుత ఖరీఫ్ ధాన్యం అమ్మకాల గురించి రైతాంగం చాలా ఆందోళన చెందుతోంది.రైతులకు మద్దతు ధరలు విధిగా అందాలన్న అంశం లేకుండా, రైతులకు సరైన రక్షణ కల్పించని కాంట్రాక్ట్ ఫార్మింగ్ చట్టం వలన రైతులు తీవ్రంగా నష్టపడబోతున్నారు. నాలుగు సంవత్సరాల నాటి ధరలలో నగం ధరలకే అమ్ముకోవలసిన దుస్థితిలో సుబాబుల్, జామాయిల్, సరుగుడు రైతులు వున్నారు. అంతేగాక సంవత్సరాల తరబడి కొనసాగుతున్న చెరకు బకాయిలు చేదు అనుభవాలు మన ముందున్నాయి. సరుకు నిల్వ పరిమితులను ఎత్తివేయడమేకాక, రైతుల నుండి కొన్న ధాన్యం, మినుములు, పెసలు, కందులు వంటి వాటి ధరల పైన 50 శాతం వరకు అధికంగా ధరలు పెంచుకోవడానికి కార్పొరేట్/వ్యాపార సంస్థలకు చట్టబద్ధ అనుమతి ఇచ్చినదే నిత్యావసర వస్తువుల చట్టం–2021. దీని వలన రైతులకు పిసరంత ప్రయోజనం లేకపోగా పేద, సామాన్య వినియోగదారులపై పెను భారం పడుతుంది. గత కొంత కాలంగా నిత్యావసర వస్తువుల ధరలు అడ్డగోలుగా పెరిగిపోతున్న పరిస్థితులను చూస్తూనే వున్నాం.మోడీ ప్రభుత్వం ఒకవైపున ప్రతి బడ్జెట్లో దాదాపు 1 లక్ష కోట్ల రూపాయల మేరకు ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్ను, ఎక్సైజ్–కస్టమ్స్ సుంకాల రాయితీల ద్వారా బడా, కార్పొరేట్ సంస్థలకు మేలు చేకూరుస్తోంది. మరోవైపున మోపెడ్, స్కూటర్, మోటార్ సైకిల్ వంటివి సామాన్య ప్రజల ప్రయాణ సాధనాలన్న వాస్తవాన్ని విస్మరించి పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచుతోంది. వంటగ్యాస్ ధరలను సైతం దాదాపు రెట్టింపు స్థాయికి తీసుకెళుతోంది. ఇరిగేషన్ ప్రాజెక్టుల పైన వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి కల్పించబడిన సాగు నీటిని తక్కువ నీటి తీరువాతో రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయి. రైతు తన సొంత భూమిలో, సొంత ఖర్చుతో బోరులు వేసి, భూగర్భ జలాలను వెలికితీసి పంటలు పండిస్తూ దేశానికి మేలు చేకూరుస్తున్నందుననే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ విధానం వచ్చింది. పేద, బలహీన వర్గాలకు తక్కువ టారిఫ్‌తో అందించబడుతున్న విద్యుత్ సౌకర్యాన్ని మోడీ ప్రభుత్వం దొడ్డిదారిన నిలుపుదల చేయించేందుకు పూనుకుంది. పదకొండు రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించినా విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ చట్టాన్ని తెచ్చింది. లక్షల, కోట్ల రూపాయల ప్రజాధనంతో అభివృద్ధి చేయబడిన విద్యుత్ రంగ సంస్థలను కారుచౌకగా అదానీ వంటి కార్పొరేట్లకు కట్టబెట్టుతోంది. రైతులకు కనీస మద్దతు ధరలు ఇచ్చేందుకు ఏమాత్రం కృషి చేయలేదుగాని... ఉచిత వ్యవసాయ విద్యుత్, పేద వర్గాల గృహ విద్యుత్ రాయితీల మొత్తాలను ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలనే నిబంధనలు మాత్రం పెట్టింది. దీని వలన ప్రత్యేకంగా మన రాష్ట్రంలో రైతాంగానికి, పేదలకు అత్యంత తీవ్ర నష్టం వాటిల్లుతుంది.స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి వ్యయానికి (సి2) 50 శాతం అదనంగా కలిపి, చట్టబద్ధ కనీస మద్దతు ధరలను ప్రకటిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చారు. తీరా అధికారం చేపట్టిన దరిమిలా అలా చేయడం సాధ్యం కాదని సుప్రీం కోర్టుకు మోడీ ప్రభుత్వం అఫిడవిట్ సమర్పించింది. కేంద్రం ప్రకటిస్తున్న ఎం.ఎస్.పి ధరకు చట్టబద్ధత లేకపోవడం వలన దేశంలో ఇప్పటి ధరకు కేవలం 6 శాతం మంది రైతులకు మాత్రమే ఎం.ఎస్.పి వలన ప్రయోజనం చేకూరుతోందని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. స్వామినాథన్ సిఫార్సు సి2ం50 శాతం అమలు కానందువలన రైతులకు ఏటా సుమారు 3 లక్షల కోట్ల మేరకు నష్టం వాటిల్లుతోంది. అందువల్లనే సంయుక్త కిసాన్ మోర్చా ఈ సిఫార్సును అమలు చేయాలని గట్టిగా పట్టుబడు తోంది. అనేక దశాబ్దాల పాటు కార్మికులు సంఘటితంగా పోరాడి సాధించుకొన్న హక్కులకు, ప్రయోజనాలకు గండి కొడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను బుట్టదాఖలు చేసి, కార్పొరేట్లకు మేలు చేకూర్చేలా 4 లేబర్ కోడ్ లను తీసుకు వచ్చింది. దేశవ్యాప్తంగా దాదాపు అన్ని కార్మిక సంఘాలు ఈ లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. కోట్లాది ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన ధనం, ప్రభుత్వ రంగ సంస్థలు తీసుకొన్న రుణాలు, సొంత వనరులు, కార్మికులు, ఉద్యోగుల శ్రమతో, స్వేదంతో అభివృద్ధి చేయబడ్డవి ప్రభుత్వ రంగ సంస్థలు. ఆ సంస్థలను కారుచౌకగా అదానీ, అంబాని వంటి బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు మోడీ ప్రభుత్వం శరవేగంగా పావులు కదుపుతోంది. లక్షలాదిమంది విద్యార్థులతో సహా తెలుగు ప్రజలు, పోరాడి, దాదాపు 16 మంది యువకులు అమరులై సాధించుకొన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీతో సహా, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్మివేస్తున్నది. సుమారు 22 వేల ఎకరాలతో దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆస్తులతో వున్న మన విశాఖ స్టీల్ ప్లాంటును సుమారు 30 వేల కోట్ల రూపాయలకు అమ్మివేసేందుకు కేంద్ర ప్రభుత్వం తొందరపడుతోంది. దేశంలో రెండవ అతి పెద్ద ఆయిల్ కంపెనీ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బి.పి.సి.ఎల్) సంస్థకు దాదాపు 7 లక్షల కోట్ల రూపాయలు విలువైన ఆస్థులుండగా సుమారు 50 నుండి 60 వేల కోట్ల రూపాయలకు అమ్మివేసేందుకు రంగం సిద్ధమౌతోంది. రైల్వేలు, జాతీయ రహదారులు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు మొదలగునవి కాక పల్లెలలో, పట్టణాలలో ఖాళీగా వున్న స్కూళ్ళు–కాలేజీల స్థలాలు, సామాజిక ఉమ్మడి స్థలాలు/భూములు వంటి వాటిని కూడా 'మానిటైజేషన్' చేసేందుకు కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోంది. ప్రజా సంపదను కొద్దిమంది అదానీ, అంబానీ వంటి ఆశ్రిత పెట్టుబడిదారులకు కట్టబెట్టడం చూస్తూ వుంటే ... మోడీ ప్రభుత్వం ఈస్ట్ ఇండియా కంపెనీని మించిపోతున్నట్టు అగుపడుతోంది. కార్పొరేట్లకు ఊడిగం చేయడంలో మోడీ ప్రభుత్వం తరిస్తూ వుంది. గంగవరం, కృష్ణపట్నం పోర్టులను, ముంబై ఎయిర్ పోర్టుతో సహా 6 ఎయిర్ పోర్టులను గౌతమ్ అదానీకి కట్టబెట్టిన తీరు ఇందుకు ప్రత్యక్ష తార్కాణం. అత్యంత విలువైన అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసం తరతరాలుగా జీవనం సాగిస్తున్న ఆదివాసీ ప్రజలను బయటకు గెంటేందుకు మోడీ ప్రభుత్వం అటవీ సవరణ చట్టాన్ని తీసుకురావడం అన్యాయం. కార్పొరేట్లు యథేచ్ఛగా అటవీ సంపదను...ప్రత్యేకంగా బాక్సైట్ వంటి విలువైన ఖనిజ సంపదను... దోచుకోడానికి ఈ అటవీ సవరణ చట్టం తీసుకురాబడింది. మోడీ ప్రభుత్వం తీసుకొంటున్న తప్పుడు నిర్ణయాలను ప్రశ్నిస్తున్న పౌర సంఘాలను, మేధావులను, సామాజిక ఉద్యమకారులను వేధిస్తూ తప్పుడు కేసులు బనాయిస్తూ, భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోంది. లఖింపూర్ ఖేరి లో చోటుచేసుకున్న సంఘటనలు ఇందుకు ప్రత్యక్ష తార్కాణం. సుప్రీం కోర్టు మందలించినా, కేంద్ర హోం సహాయ మంత్రి అజరు మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా, అతని అనుచరులు తుపాకులతో కాల్చారన్న వాస్తవాన్ని ఫోరెన్సిక్ లేబరేటరీ నిర్ధారణ చేసినప్పటికీ, నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు ఆ సంఘటనలో చనిపోయిన ప్పటికీ, ఇప్పటి వరకు యు.పి. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోకపోవడం, కేంద్ర ప్రభుత్వం నుండి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయకపోవడం సిగ్గుచేటు. మన దేశవ్యాప్తంగానే కాక, విదేశాలలో వున్న భారతీయులు, పౌర సంఘాలు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ మోడీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం ఎంతమాత్రం క్షమార్హం కాదు. అనేక విధాలుగా ఆటంకాలు కల్పిస్తున్నప్పటికీ, అసత్య ప్రచారం చేస్తున్నప్పటికి, రెచ్చిపోకుండా శాంతియుతంగా గాంధీజీ చూపిన బాటలో ఏడాదిగా సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దాదాపు 400 రైతు సంఘాలు ఉద్యమాన్ని కొనసాగిస్తున్నాయి. లక్ష్యాలను సాధించే వరకు ఉద్యమాన్ని విరమించేది లేదని చాలా స్పష్టంగా ప్రకటించి వున్నాయి. ఇందులో భాగంగానే ఈ నెల 26వ తేదీన దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు తెలియచేయాలని సంయుక్త మోర్చా, ఆలిండియా ఐక్యవేదిక, ఆదివాసీ, యువజన, మహిళా కళాకారుల సంఘాలు పిలుపునిచ్చాయి. యావన్మంది ప్రజలు ఈ నిరసన కార్యక్రమాలలో పాల్గొని...తాను అనుసరిస్తున్న దుష్ట విధానాలను వెనక్కు తీసుకొనేలా మోడీపై ఒత్తిడి తెచ్చేందుకు...నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.

## నిధులతోనే అసలైన అభివృద్ధి

రాష్ట్రంలో ఉన్న వివిధ గురుకులాల్లో చేరడానికి వచ్చిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా సీట్లు కేటాయించాల్సిన అవసరం ఉంది. కరోనా కారణంగా గ్రామీణ ప్రజల జీవన పరిస్థితి దారుణమైపోయింది. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని భరించలేక ప్రభుత్వ విద్యను తమ విద్యగా భావించిన బడుగువర్గ పేదలు గురుకులాల్లో విద్యకు క్యూ కడుతున్న పరిస్థితి నేడు ఉన్నది. తదనుగుణంగా పాలకులు, అధికారులు, స్కూలు సిబ్బంది చిత్తశుద్ధితో వాటిని నడిపించాల్సిన అవసరం ఉంది.పురుగుల ఆహారం, పప్పు దినుసులు తగ్గించి వడ్డించే విధానానికి స్వస్తి పలికి విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలి. అధ్యాపక పోస్టులు భర్తీ చేసి నాణ్యమైన విద్య అందించాలి. ప్రతి గురుకులంలో ఉన్నతాధికారులు, మంత్రులు రాత్రి పూట బస చేయాలి. ప్రిన్సిపల్ సెక్రటరీలు కమిషనర్లు ఆకస్మిక తనిఖీలు చేసి గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు తీసుకోవాలి. ఇక, హైదరాబాద్ నగర పరిధిలో బీసీ కులాలకు రాష్ట్ర స్థాయి భవనాలు కట్టిస్తామని ప్రభుత్వం అనగానే వివిధ సంఘాల నాయకులు సమావేశాలకు పరుగెత్తుకెళ్ళడం వలన పెద్దగా ఉపయోగం లేదు. వాటితోపాటు, ప్రతి కులానికి వారి జనాభా దామాషా ప్రకారం విద్య, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి కోసం నిధులను సైతం కేటాయించి ఖర్చు చేయడం ముఖ్యం. భవనాలు, నామినేట్ పదవులకు బీసీలు లొంగిపోయి తమ అసలైన అభివృద్ధిని జారవిడుచుకొనే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ప్రతి కులానికి వారి జనాభా ప్రకారం 500 కోట్లు నుంచి 5000 కోట్లు కేటాయించడం వల్లనే అసలైన ప్రయోజనం.





## కార్తీక పౌర్ణమి వేడుకల్లో ముక్క సత్యం మాస్టర్

పెనుగంచిప్రోలునవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి: స మాజంలో గురువు స్థానం ఉన్నతమైనదని, విశ్వమా నవ శ్రేయస్సు కోసం సైంటిఫిక్ విశ్వ గురు శ్రీవిశ్వ స్ఫూ ర్తి చూపిన మార్గంలో అందరూ పయనించి స మాజ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొ న్నారు. గురువారంనాడు జమ్మిచె ట్టు రామాలయం లో విశ్వస్ఫూర్తి కుటుంబం అధ్వర్యంలో కార్తీక పౌ ర్ణ మి వేడుకలు జరిగాయి. ముక్కా సత్యనారాయణ అ ధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మాజీ యం.పి.పి వేగినేటి గోపాలకృష్ణ మూర్తి, వక్తలు గాకె సౌజన్యశ్రీ ,వి అఖిలాండేశ్వరి పసుపులేటి నా రా యణరావులు కాలము, పిల్లలపట్ల బాధ్యత దృ శ్యత అదృశ్యత వంటి అంశాలపై మాట్లాడారు. బొమ్మినేని వినాయకరావు దంపతులు, మైనేని రాజేందర్, శరత్, ఖాశిం వంటి వారు నిర్వహించగా పలువురు పాల్గొ న్నారు.

## వైసీపీ నేతలు సంస్కారహీనులు

భీమవరం, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): శాసనసభ సమావేశంలో ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి భువనేశ్వరిని వైసీపీ నేతలు అవమానించినందుకు నిరసనగా శనివారం భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనను పోలీసులు అడ్డుకున్నారు. నరసాపురం పార్లమెంట్ అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తన కార్యాలయంలో టిడిపి నాయకులతో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం అనంతరం నల్లబ్యాడ్జీలతో భారీర్యాలీగా బయలుదేరిన తెదేపా నేతలను పట్టణ పోలీసులు అడ్డుకున్నారు. ఈసందర్భంగా పార్లమెంట్ టిడిపి



అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ అసెంబ్లీలో భువనేశ్వరిని అవమానించినందుకు ముఖ్యమంత్రి జగన్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్ధసారధి మాట్లాడుతూ చట్టసభలకు గౌరవం ఇవ్వలేని జగన్ సర్కార్ బూతుల మంత్రులతో వ్యసనపర శాసనసభ్యులతో భువనేశ్వరిని అవమానించిన తీరును ప్రజలు గ్రహిస్తున్నారని జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులను అధికారపక్ష నాయకులు దూషిస్తూ ఉంటే జగన్ ఆనందిస్తున్నాడని ముఖ్యమంత్రి జగన్ సంస్కారహీనుడుగా చరిత్రలో నిలుస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణ కన్వీనర్ వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ అవమానభారంతో చంద్రబాబు చెందిన ఆవేదనకు స్పందిస్తూ తిరిగి ముఖ్యమంత్రి అయ్యేవరకు చంద్రబాబు శపథం నెరవేరేవరకు ప్రతిఒక్క తెలుగుదేశం కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మెరగాని నారాయణమ్మ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్, కార్య నిర్వాహక కార్యదర్శి మైలాబత్తుల ఐజాక్ బాబు, కార్యదర్శి నాగిడి తాతాజీ, పార్లమెంట్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు గంట త్రిమూర్తులు, మాజీ కౌన్సిలర్లు కందికట్ల జోషి, ఎద్దు ఏసుపాదం, ఎంఏ నౌషాద్, వాణిజ్యవిభాగ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షుడు పడమట సోమేశ్వరరావు, రైతు అధ్యక్షుడు పాలా శ్రీరామదాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాతా సురేష్ బాబు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు చెల్లబోయిన కిరణ్ కుమార్, తెలుగుయువత అధ్యక్షుడు కౌరు శివకృష్ణ, నాయకులు మద్దల రాము, బొక్క సూరిబాబు, చిరుకూరి రామకృష్ణచౌదరి, నతివాడ హరిబాబు, కొండ్రు శ్రీనివాస్, నరహరశెట్టి రూపవాణి, కోళ్ల నాగబాబు, మరపట్ల శ్యాంబాబు, ఎస్కే రబ్బానీ, ఎండి ఫిరోజ్, గునుపూడి తిరుపాల్, గూడపాటి బాబురావు, ఐఏఎస్ యాదవ్, మద్దల మూర్తి, దొంగ వెంకటేశ్వరరావు, నేదునూరి గంగాధరం, అనపర్తి కృష్ణప్రసాద్, నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు ప్రతి ఒక్క వ్యక్తికి అన్ని విధాలుగా ఉపయోగపడుతున్నాయి: పుర ప్రముఖులు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న 54వ జాతీయ గ్రంధాలయ ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. ప్రముఖ సాహితీ వేత్త విడదల సాంబశివరావు అధ్యక్షత వహించిన ముగింపు కార్యక్రమంలో మరో సాహితీవేత్త సి.ఆర్.కళాశాల పూర్వపు అధ్యాపకులు రామారావు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తల్లిగా, తండ్రిగా, గురువుగా, స్నేహితునిగా, ఆత్మీయునిగా అధరించేవి గ్రంధాలేనని ఈ సందర్భంగా రామారావు అన్నారు. మరో అతిధి నక్క కొటేశ్వరమ్మ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి పుస్తకాలు ఎంతో దోహధం చేస్తామన్నారు. ఇందులో భాగంగా వివిధ పోటీలలో పాల్గొని విజేతలైనా విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు దివి రామ బ్రహ్మం, హాస్టల్ వెల్ఫేర్ అధికారి రాజబాబు, వివేకానంద కళాశాల పూర్వపు అధ్యాపకులు బండ్ల శ్రీనివాసరావు, బాల సాహితీ వేత్త దార్ల బుజ్జిబాబు గ్రంథ పాలకురాలు కావూరి రమాదేవి, సిబ్బంది వలి, వీర్రాజు, శివపార్వతి, సాంబిరెడ్డి, వివిధ గ్రామాల గ్రామీణ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు ఏడ్పు ఒక హై డ్రామా: ఎమ్మెల్యే చెన్నకేషవ రెడ్డి

ఎమ్మిగనూరు నవంబరు 20 ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మిగనూరు స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు ఎమ్మెల్యే "ఎర్రకోట చెన్నకేశవరెడ్డి" గారు మరియు మన ప్రియతమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి'' గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎందుకు ఏడ్చాడు, చంద్రబాబు నాయుడును ఎవరు తిట్టారు, ఏం తిట్టారు, సభలో చంద్రబాబు నాయుడు భార్యను ప్రత్యక్షంగా గానీ పరోక్షంగాగానీ తిట్టలేదు. అసలు ఆమె ప్రస్తావనే రాలేదు. మహిళల్ని కించపరిచే సంప్రదాయాలు మాకు లేవు. బూతులు తిట్టించే సంప్రదాయాలు కూడా చంద్రబాబుకు మాత్రమే ఉన్నాయి. సభలో భార్యను అవమానించారని చంద్రబాబు అంటున్నదే నిజమైతే అక్కడే చంద్రబాబు రియాక్ట్ అయ్యేవారు. సభలో నుంచి వాకవుట్ చేస్తూ చంద్రబాబు ఏమన్నారో వారి ఎమ్మెల్యే తీసిన వీడియో ద్వారా బయటకు వచ్చింది. అందులో ఆయన ఏమన్నాడు. తాను ముఖ్యమంత్రి అయ్యినప్పుడే సభలో కాలు పెడతానన్నాడు. అంటే చంద్రబాబుది అధికారానికి సంబంధించిన బాధ మాత్రమే. చంద్రబాబు భార్య పేరును మా పార్టీ వారు ఎవరూ ప్రస్తావించలేదు, అవమానించలేదు. గతంలో తన మామ ఎన్టీఆర్‌ను ఉపయోగించుకుని, చివరికి ఆయనకు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పదవి, పార్టీ పదవి లాక్కున్న నైతికత చంద్రబాబు నాయుడిది. ఇప్పుడు సాక్షాత్తు తన భార్య భువనేశ్వరి పేరును వాడింది తాను. ఆమెను ఎవరో ఏదో అన్నారని డ్రామా ప్రారంభించింది చంద్రబాబు. బహుశా దేశ చరిత్రలో ఇలాంటి దుర్మార్గానికి ఇంతవరకు ఏ నాయకుడూ దిగజారి ఉండడు. ఇన్ని చేసి ఈ రోజు విజయవాడలో క్యాండిల్ ర్యాలీ అంటున్నాడు. క్యాండిల్ ర్యాలీలో పాల్గొనేవారికి అయినా అర్థం కావాలి కదా, ఎందుకు క్యాండిల్ ముట్టించాలి, మంచికా, చెడకా, సమర్థనకా, విమర్శకా? దేన్ని సమర్థిస్తున్నాం. ఏ విషయాన్ని వ్యతిరేకిస్తున్నాం అన్నది అర్థం కావాలి కదా. వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రైతు పక్షపాత పార్టీగా ఈ రోజు క్యాండిల్ ర్యాలీలకు పిలుపు ఇచ్చింది. ఈ రైతు సంఘీభావ ర్యాలీలకు కారణాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా చెప్పింది. మేం రైతు పక్షపాత పార్టీగా, జాతీయ స్థాయిలో రైతుల ఆందోళనకు మద్దతు ఇస్తున్నాం అని సంఘీభావంగా ఉన్న పార్టీ మనది. రైతుల ఆందోళనల్ని కేంద్ర ప్రభుత్వం సమాధాన పరచాల్సిందే అని స్పష్టంగా చెప్పిన పార్టీ మనది. రైతులకు తమకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు చేస్తోందంటే... వీధుల్లోకి వచ్చినది మన పార్టీ. ఈ నేపథ్యంలో ఆ మూడు బిల్లుల్ని వెనక్కు తీసుకున్నట్టు నిన్న ప్రధాని ప్రకటించటం అంటే ఇది కేవలం రైతుల విజయం. కాబట్టే రైతు బాగుంటేనే రాష్ట్రమైనా, రాజ్యమైనా బాగుంటుందని నమ్మే నాయకుడి పార్టీ కాబట్టే జాతీయ స్థాయి రైతుల ఆందోళనలకు మద్దతు ఇచ్చాం. రైతుల ఒత్తిడితో బిల్లులు వెనక్కు తీసుకున్న సందర్భంగా, రైతన్నల విజయానికి చిహ్నంగా క్యాండిల్ ర్యాలీలకు మన పార్టీ తరఫున పిలుపు ఇచ్చాం. మరి చంద్రబాబు ఏ కారణంగా క్యాండిల్ ర్యాలీకి పిలుపు ఇచ్చాడు? ఎందుకు తన కార్యకర్తల్ని మోకాళ్లమీద నిలబడి తనకు స్వాతగం పలకమన్నాడు.



ఎందుకు తనకు వంగివంగి దండాలు పెట్టమంటున్నాడు? తన భార్యను ఏమన్నారో చెప్పాలి కదా.ఆయన ఎందుకు ఏడ్చాడో చెప్పాలి కదా. నిన్న సభ నుంచి 12.26 గంటలకు వాకౌట్ చేసిన వ్యక్తి, అసెంబ్లీలోపలగానీ, వెలుపల గానీ తన భార్యను ఎవరన్నా ఏదన్నా అన్నారన్నమాటే అనలేదు. బయటకు వెళ్ళి... ముందుగా లెజిస్లేచర్ పార్టీ మీటింగ్ పెట్టి, ఆ తరవాత పార్టీ సీనియర్ నాయకుల మీటింగ్ పెట్టి, 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంగళగిరి టీడీపీ ఆఫీసుకు వెళ్ళి, రెండు గంటల తరవాత ప్రెస్‌మీట్‌లో ఈటీవీ, ఏబీఎన్, టీవీ5, మహా టీవీలతోపాటు తన మీడియా కెమేరాల ముందు ఏడుపు మొదలెట్టారు. దీని అర్థం ఏమిటి? పూర్తిగా ఆలోచించుకుని డ్రామా ఆడారనే కదా. రాష్ట్రంలోని చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లాల్లో వర్షాలూ వరదల బీభత్సాన్ని చూస్తున్నాం. వాటికి సంబంధించి తెలుగుదేశం పార్టీకి ఏ మాత్రం బాధ లేదు, బాధితుల పట్ల సానుభూతి కూడా లేదు. ఎంత దుర్మార్గం ఇది. చంద్రబాబుకు రాజకీయాల్లో కొనసాగటం చేతగాక ఈ మధ్యే నేరుగా ముఖ్యమంత్రి గారిని బోషడీకే అని తిట్టించాడు. ఆ డ్రామా రక్తికట్టలేదు. పైగా రివర్స్ అయింది. కాబట్టి, తన భార్య పేరును తెరమీదికి తీసుకు వచ్చాడు. ఇంత దుర్మార్గమా? తన భార్య గౌరవాభిమానాలను కూడా తన తుచ్ఛ రాజకీయాలకోసం వాడుకుంటాడా. ప్రతి ఒక్కరూ చూస్తున్నారు అని అన్నారు

## భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సభను విజయవంతం చేయండి



బంటుమిల్లి ప్రజా పాలన ప్రతినిధి ఈనెల 26వ తేదీన పెనమలూరు లో జరిగే భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం విజయవంతం చేయాలని పథకాన్ని రమేష్ పిలుపునిచ్చారు బంటుమిల్లి అంబేద్కర్ సెంటర్లో దీనికి సంబంధించి వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి పౌరుడు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు రాజ్యాంగం ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిగా అమలు చేయాలని కోరుతూ ప్రజాస్వామికవాదులు అంబేద్కర్ వారసులు భారత రాజ్యాంగాన్ని పరీక్షించుకోవడానికి బాధ్యతగా నడుం బిగించాలని ఆయన అన్నారు పెనమలూరు లో జరిగే సభకు పెడన నియోజకవర్గం నుండి దళిత నాయకులు తరలిరావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బాలస్వామి సోహన్లాల్ డి కొండలు ఏ సాగర్ టీ మోహన్ రావ్ ఏ నాగబాబు ఫణి తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉద్యమం ఫలించింది.. రాహుల్ మాటలు నిజమయ్యాయి: కాంగ్రెస్ పార్టీ ఇన్-చార్జి యమ.రాధాకృష్ణ



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)తమ ప్రయోజనాల పరిరక్షణతో పాటు దేశ ప్రజల సంక్షేమాన్ని భవిష్యత్తులో ఎదుర్కోబోయే సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని సుదీర్ఘకాలం పాటు గాంధేయ మార్గంలో భగత్ సింగ్ ను స్ఫూర్తి గా తీసుకుని కొనసాగించిన మహోద్యమం విజయవంతం అవుతుందని మొండి ప్రభుత్వం దిగిరాక తప్పదనే రాహుల్ గాంధీ మాటలు నిజం అయ్యాయని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి యం.రాధాకృష్ణ అన్నారు. ఈ ఉద్యమం అన్నధాన్యాలు పండించే రైతుల కోసమే కాదు అన్న ధాన్యాలు భుజించి జీవించే అఖండ భారతీయుల ప్రయోజనాల పరిరక్షణో ద్యమంగా చరిత్ర పుటల లోకి ఎక్కుతుందని అన్నారు. ప్రజలు కన్నెర్ర చేస్తే రాజులైనా రంగప్ప లైనా నియంతలైనా తాము తీసుకున్న అహంకార పూరిత నిర్ణయాలను వెనక్కి తీసుకోక తప్పదని ఈ ఉద్యమం ఋజువు చేసిందని అన్నారు. ఉద్యమకాలంలో రైతులను పరుష పదజాలంతో దూషించిదేశద్రోహులుగా చిత్రీకరించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నదాతలకు క్షమాపణ చెప్పాలని ఉద్యమ సమయంలో అసువులు బాసిన ప్రతి రైతు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు. రైతు ఉద్యమాలను అణచివేయాలని చూసే పాలకులు ఎవరైనప్పటికీ ఇదే విధమైన గుణపాఠం నేర్చుకోక తప్పదని రాధాకృష్ణ హెచ్చరించారు.



## అక్రమ మద్యానికి అడ్డుకట్టవేసిన పోలీసులు

వత్సవాయి20నవంబర్(ప్రజాపాలనప్రతినిధి) కృష్ణా జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నందిగామ సబ్ డివిజన్ డిఎస్పి నాగేశ్వర్ రెడ్డి పర్య వేక్షణలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వత్సవాయి గ్రామము శ్రీను నాయక్ తండా పోలీసులు అక్రమ మద్యం పట్టుకున్నారు వి వరాల్లోకి వెళితే వత్సవాయి ఎస్ ఐ జి మహాలక్ష్మడు కి రాబడిన సమాచారం మేరకు వత్సవాయి గ్రామం శ్రీను నాయక్ తండా వద్ద కానిస్టేబుల్ బుచ్చియ్య, కా నిస్టేబుల్ సుధాకర్ మరియు ఎస్పీవో లు కలిసి పె ద్ది పోయిన వీరబాబు తండ్రి నాగయ్య , 54 సంవత్స రాలు కులం యాదవ అను వాని వద్ద నుండి 23,3 00/- రూపాయల విలువగల 240 లిక్కర్ బాటిల్స్ తో పట్టుబడ్డారు. సదరు వీరబాబు ని విచారించగా వత్సవాయి గ్రామానికి చెందిన పెద్ద పోయిన శ్రీనివా సరావు తను ఇద్దరూ తెలంగాణలో మద్యం రేట్లు తక్కువగా ఉండటం వలన తక్కువ రేటుకు మద్యం బాటిల్ తీసుకొని ఆంధ్రాలో ఎక్కువ రేటుకు అమ్మి అక్రమంగా సంపాదించాలనే దురుద్దేశంతో చట్ట వ్య తిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వీరిపై కేసు నమోదు చేయడమైనింది. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్సై జి మహాలక్ష్మడు తెలియజేసా రు,చాకచక్యంగా మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసినఎస్సై మహాలక్ష్మడు మరియు కానిస్టేబుల్ బు చ్చి య్య, కానిస్టేబుల్ సుధాకర్ ఎస్పీవో లను డిఎస్పీ అభినందిచారు.

## అంతిమ విజయం రైతులదే : రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి )కేంద్రం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గుర్రం నాగ పూర్ణచంద్రరావు ఈ సందర్భంగా పూర్ణచంద్ర రావు మాట్లాడుతూ, ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పాటు రైతులు పోరాటం చేశారు. ఈ మూడు చట్టాలు రైతులకు మేలు చేసేవి కావని, వర్తకులు, బహుళ జాతి కంపెనీల గుప్పిట్లో రైతులు చిక్కుకునేలా చేస్తాయని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా సంవత్సరం పోరాటం చేసి గెలిచిన రైతులకు అభినందనలు తెలియజేశారు. అమరావతి రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులు 704 రోజులుగా 29 గ్రామాల రైతులు దీక్షలు చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏకైక రాజధాని అమరావతినే శాశ్వత రాజధానిగా ప్రకటించాలని, లేనిపక్షంలో రైతులు చేస్తున్న ఉద్యమం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు

## కరీమున్నీసా మృతి పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : శాసనమండలి సభ్యురాలు ఎండీ కరీమున్నీసా హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. శనివారం అజిత్ సింగ్ నగర్ లో కరీమున్నిసా పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు మనోధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారి కుటుంబంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరించే సోదరి కరీమున్నిసా మరణ వార్తను జీర్ణించుకోలేకపోతున్నాను. మండలికి ఎన్నికైన ఆరు మాసాల్లోనే అకాలమరణం సంభవించడం దురదృష్టకరం. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలోనూ ఆరోగ్యంగా కనిపించిన మనిషి ఒక్కసారిగా లేరన్న వార్త వినడం తీవ్రంగా కలచివేసింది. కార్పొరేటర్ గా, ఎమ్మెల్సీగా నగర ప్రజలకు, మైనార్టీలకు ఎనలేని సేవలందించారు. ఏ పదవిలో ఉన్నా ప్రజాసేవే పరమావధిగా పనిచేశారు. రాజకీయంగానే కాకుండా సామాజికంగా ఆమె చేసిన సేవలు జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి. ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో వారితో కలిసి వేదికను పంచుకోవడం జరిగింది. అటువంటి వ్యక్తి మనమధ్య లేకపోవడం బాధాకరం. వారి మరణం పార్టీకి తీరనిలోటు. మాతృ వియోగాన్ని తట్టుకునే ధైర్యం కుటుంబసభ్యులకు ప్రసాదించాలని భగవంతున్ని వేడుకుంటున్నాను. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలి. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పట్టణ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి వివాహ వేడుకలో బ్రహ్మానందం



కావలి, నవంబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: బీజేపీ కావలి పట్టణ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఇంటూరి లక్ష్మీ ప్రసన్న కుమార్తె వివాహ సందర్భంగా బీజేపీ కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టు బోయిన బ్రహ్మానందం, పట్టణ బిజెపి నాయకులతో కలిసి శనివారం ఆశీర్వదించారు. వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట మునిగిన ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



కావలి, నవంబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నీట మునిగిన ప్రాంతాలల్లో మరియు ముంపు ప్రాంతాలలో అధికారులతో మరియు స్థానిక నాయకులతో కలిసి కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శనివారం బాధితులను పరామర్శించారు. ముంపు ప్రాంతాల్లో నిలిచిన వర్షపునీటిని ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. వర్షాలకు ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. పారిశుధ్యం పై దృష్టి పెట్టాలని మున్సిపల్ శాఖ అధికారులకు తెలియజేశారు. పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్నీ పరిశీలించి నిలిచిన వర్షపు నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ శీనానాయక్, కమిషనర్ శివారెడ్డి, డిఇ శ్రీనివాసులు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల పంటలను పరిశీలించిన యం.ఏ.ఓ సి.హెచ్ సరిత



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)యడ్లపాడు మండల పరిధిలోని జాలాది జగ్గాపురం గ్రామంలోప్రత్తి,మిరప, సోయాబీన్ పంటలను ఈరోజు మండల ఏవో సి. హెచ్ సరిత పరిశీలించారు.పత్తి మిరప పొలాల్లో నీరు నిలిచిన పొలాల రైతుల కు పొలాల్లో నీరు నిలిచిన ఎడల కాలిబాటలు ద్వారా నీటిని ముందుగా బయటకు తీసివేసి లా ఏర్పాటు చేసుకోవాలని, ఆ తర్వాత అదనంగా 30 కేజీలు యూరియా 15 కిలోల న్యూ రేట్ ఆఫ్ పొటాషియం పై పాటుగా పంటకు వేయాలని, పొటాషియం నైట్రేట్ పది గ్రాములు మరియు మెగ్నీషియం సల్ఫేట్ ఒక లీటర్ లో తొమ్మిది గ్రాములు కలిపి 200 లీటర్ల మందు ను ద్రావణం గా పిచికారి చేయాలని తెలిపారు ప్రస్తుతం వర్షాలకు పత్తి మిరప పొలాల్లో తామర పురుగు ఉనికిని గుర్తించడం జరిగిందని తెలిపారు. పురుగు నివారణకు తగిన సూచనలు సలహాలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వరల్డ్ టాయిలెట్ డే నిర్వహణ కార్యక్రమం



చిలకలూరిపేట:(ప్రజాపాలన ప్రతినిధి)రాష్ట్రప్రభుత్వం పాఠశాలలోని విద్యార్థులకు,తల్లిదండ్రులకు టాయిలెట్స్ వినియోగం పై అవగాహనకల్పించేందుకుగాను పాఠశాలల్లో నవంబర్ 19నటాయిలెట్ డే నిర్వహించాలని సూచించడంజరిగింది.పట్టణంలోని డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మున్సిపల్ ప్రాథమికపాఠశాలయందు నిర్వహించి,ప్రతిరోజూ టాయిలెట్స్ శుభ్రపరస్తున్న ఆయాను అభినందించడం జరిగింది.అనంతరం విద్యార్థులకు ప్రతిరోజూ టాయిలెట్స్ ఉపయోగించునప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,టాయిలెట్స్ వినియోగం ముందు,తర్వాత చేతులు సబ్బుతో శుభ్రపరచుకోవాలని సూచించడంజరిగింది.తద్వారా అనేక వ్యాధుల బారినుండి మనల్ని మనం కాపాడుకోవచ్చని,వ్యక్తిగత పరిశుభ్రతపాటించాలని అవగాహన కల్పించడం జరిగింది.మున్సిపల్ ప్రాథమి పాఠశాల సూపర్ వైజర్ పోటు.శ్రీనివాసరావు.ప్రధానోపాధ్యాయులు వి.శివరామకృష్ణ,ఉపాధ్యాయులు కె.సుధ.ఏ.నీలిమ,టి.కుమారి ఆయా రావూరి.కృష్ణవేణి. పేరెంట్స్ కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబు విలపించడం ఒక హైడ్రామా.:ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట20నవంబర్(ప్రజా పాలనప్రతినిధి)మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీడి యా ముందు విలపించడం ఒక హైడ్రామా అని రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినే ని ఉదయభాను ధ్వజమెత్తారు.శనివారం ఆయన వి లేకరులతో మాట్లాడుతూ ప్రశాంతంగా జరుగుతున్న శాసనసభలో తొలుత టీడీపీ ఎమ్మెల్యేలే ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి తల్లి చెల్లి, బాబాయ్ గొడ్డలి అంటూ కేకలు వేశారని ఆగ్రహం వ్య క్తం చేశారు. చంద్రబాబు వారిని వారించాల్సింది పోయి చూస్తూ ఉండిపోయారన్నారు. సభలో భార్యను అవమానించారని చంద్రబాబు అంటున్నదే నిజమైతే అక్కడే చంద్రబాబు వెంటనే రియాక్ట్ అయ్యేవారని, స భలో నుంచి వాకవుట్ చేస్తూ చంద్రబాబు ఏమన్నారో వారి ఎమ్మెల్యే తీసిన వీడియో ద్వారా బయటకు వ చ్చిందని తెలిపారు. అందులో ఆయన ఏమన్నాడు? తాను ముఖ్యమంత్రి అవుతానన్నాడు., అయితేనే స భలో కాలు పెడతానన్నాడు., అంటే చంద్రబాబుది అ ధికారానికి సంబంధించిన బాధ మాత్రమేనని అన్నా రు. చంద్రబాబు భార్య పేరును మా పార్టీవారు ఎవ రూ ప్రస్తావించలేదని, గతంలో తన మామ ఎన్టీఆర్‌ను ఉపయోగించుకుని, చివరికి ఆయనకు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి పదవి, పార్టీ పదవి లాక్కున్న నైతికత చంద్రబాబు నాయుడిదని మండిపడ్డారు. ఇ ప్పుడు సాక్షాత్తు తన భార్య భువనేశ్వరి పేరును వా డి, ఆమెను ఎవరో ఏదో అన్నారని డ్రామా ప్రారంభిం చింది చంద్రబాబు అని, బహుశా దేశ చరిత్రలో ఇలాం టి దుర్మార్గానికి ఇంతవరకు ఏ నాయకుడూ దిగజారి ఉండడని చెప్పారు. ఆధారాలు ఉంటే చూపాలని స వాల్ చేశారు. భువనేశ్వరిని ఒక్కమాట కూడా అ న లేదని, మహిళలను గౌరవించడంలో వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన తెలియజే శారు.

## కావలి చెరువును అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే



కావలి, నవంబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: కావలి పట్టణంలో గత ఇరవై రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలకు కావలి చెరువు కలజు పారడంతో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కావలి చెరువును శనివారం ఆర్‌డిఓ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి, డిఇలతో కలిసి పరిశీలించడం జరిగింది.తదుపరి వేప చెట్టు వద్ద అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే పూజలు చేశారు. కావలి చెరువు కలజు నీటి పారుదలను అధికారులు, నాయకులుతో కలిసి జలపాతాన్ని వీక్షించి వాలుగా చేపను పట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ తుళ్లూరు శ్రీనివాసులు , 38వార్డ్ మాజీ కౌన్సిలర్ గుడ్లూరు మాల్యాద్రి ,33, చిన్న పుల్లయ్య ,36వార్డ్ ఇంచార్జి రమేష్,వైయస్ ఆర్ సీపీ నాయకులు రవి , కరీం , అబ్రహం , వెంకటేశ్వర్లు, వైయస్ ఆర్ సీపీ నాయకులు పిచ్చి రెడ్డి , జీవి , పరుసు మాల్యాద్రి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డి బి ఎస్ లో టెక్నికల్ స్కిల్స్‌పై శిక్షణ




కావలి, నవంబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: టెక్నికల్ స్కిల్స్ పై బహుళజాతీయ కంపెనీ అయినటువంటి విప్రో కంపెనీ ప్రతినిధి వినయ్ చే విద్యార్థులకు పట్టణములోని డివిఎస్ కళాశాలలో శనివారం శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విప్రో కంపెనీ ప్రతినిధి వినయ్ మాట్లాడుతూ బహుళ జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు సాధన కోసం అవసరమైన అధునాతన టెక్నికల్ స్కిల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ప్రస్తుతం స్కిల్స్ అవసరం ఏ విధంగా ఎదుర్కోవాలి అనే విషయంపై విద్యార్థులకు విపులీకరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ దామిశెట్టి బాల సురేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగ సాధన నేర్పించడం కోసం పేరెన్నికగన్న బహుళజాతీయ కంపెనీ అయిన విప్రో కంపెనీ ప్రతినిధిని ఆహ్వానించి విద్యార్థులకు శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు ప్లేస్మెంట్ ఆఫీసర్ భార్గవ్ రామ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమరావతి రైతులకు సంఘీభావం తెలిపిన తెదేపా నాయకులు



కావలి, నవంబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: రాజధాని అమరావతి రైతులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర బీద రవిచంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్,మాజీ ఎమ్మెల్యేలు దివి శివరాం, బొల్లినేని వెంకట రామారావు, సిపిఎం, సిపిఐ నాయకులు దామా అంకయ్య, మాల్యాద్రి,ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ కన్నబాబు, మాలేపాటి సుబ్బానాయుడు,రాజేష్ తదితరులు సంఘీభావం శనివారం నెల్లూరు జిల్లాలోని సరిహద్దు ప్రాంతమైన కావలి రూరల్ మండలం రాజువారి చింతల పాలెం దగ్గర అమరావతి రైతులకు స్వాగతం పలికి తెలిపారు. అమరావతి నే రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ తో "న్యాయస్థానం టు దేవస్థానం" పేరుతో రైతులు తలపెట్టిన మహాపాదయాత్ర ఏ మాత్రం పట్టు సడలకుండా, మొక్కవోని దీక్షతో అవిశ్రాంతంగా సాగుతోందన్నారు..

## చంద్రబాబుపై పైశాచికంగా మాటలదాడి చేయడం ఆంధ్రప్రదేశ్ కే అవమానం: నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం



చిలకలూరిపేట:(ప్రాజపాలన ప్రతినిధి)చంద్రబాబు సతీమణి భువనేశ్వరితో పాటు ఉమా మాధవరెడ్డి కుటుంబాలను అవమానించారని,వైస్సార్సీపీ నేతలు పైశాచికంగా వ్యవహారం చేస్తున్నారు అని,చంద్రబాబు నాయుడు విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడకుండా మహిళలు గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన విషయం యావత్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవమానకర రీతిలో ఉందని నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం అన్నారు.అమిత్ షా రాష్ట్రంలో పర్యటన సందర్భంగా వైస్సార్సీపీ ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొన్న విషయాన్ని స్వయంగా ప్రకటించిన సంగతి గ్రహించి జగన్ ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇటువంటివి చేయించడం సరికాదన్నారు. జగన్మోహన్ రెడ్డి భార్య భారతి రెడ్డి,చంద్రబాబు భార్య భువనేశ్వరి ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు సమానంగా గౌరవిస్తారు అని జగన్మోహన్ రెడ్డి గ్రహించాలని అన్నారు.అంబటి రాంబాబు, కొడాలి నాని, వల్లభనేని వంశీ మాటలు జుగుప్సా కరంగా ఉన్నాయని జగన్ వారిని అదుపులో ఉంచలేక పోతే ప్రజలే వైస్సార్సీపీ నేతల సంగతి తేలుస్తారని అన్నారు.

## ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం




మచిలీపట్నం,ప్రజాపాలన ప్రతినిధి :ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. శనివారం స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి జిల్లా కోర్టు సెంటర్ వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు ఓటరుల నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు .ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు కొరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఖాజావలి,తహసీల్దార్ సునీల్ బాబు, వీఆర్వోలు, బిఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు

## షేక్ సి రాజున్ ని టీడీపీ అంగన్వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ఘన సన్మానం



జగ్గయ్యపేటనవంబర్20(ప్రజాపాలనప్రతినిధి)ఇటీవల జరిగిన పేట మునిసిపల్ ఎన్నికలలో 28వ వార్డు నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎన్నికైన షేక్ సి రాజున్ ని టీడీపీ అంగన్వాడీ విభాగం రాష్ట్ర అధ్యక్షు రాలు ఆచంట సునీత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మున్సిపాలిటీలో 28వ వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి కంచుకోట గా ఉండేదని, ఇప్పటి వరకూ ఈ వార్డు నుండి తెలుగుదే శం పార్టీ అభ్యర్థులు ఎవరూ గెలవలేదని తెలిపారు .అటువంటి కంచుకోటని బద్దలు కొట్టి మొట్టమొదటి సారి కౌన్సిలర్ గా తెలుగుదేశం పార్టీ నుండి విజయం సాధించిన సిరాజున్ అభినంద నీయురాలని అన్నా రు. వార్డులో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తె లుసు కుంటూ వాటి పరిష్కారం కోసం కృషి చేస్తూ, పార్టీకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ షేక్ సత్తార్ తదితరులు పాల్గొ న్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



బంటుమిల్లి ప్రజా ప్రతినిధి నవంబర్ 20 అర్తమూరు శాఖ గ్రంథాలయంలో 54 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిశాయి ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో వై సిరివెన్నెల ప్రథమ ఆర్ ప్రవళిక ద్వితీయ టి రమ్యశ్రీ తృతీయ స్థానం సాధించారు ఉపాధ్యాయుడు ఏ నాగబాబు శాఖ గ్రంథాలయ అధికారి పుష్ప రాణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందించారు.

## గుట్కా ప్యాకెట్‌లు పట్టివేత



కావలి, నవంబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: కావలి రూరల్ పోలీస్ స్టేషన్ లో పరిధిలో నలుగురు వ్యక్తుల వద్ద నుంచి లక్ష 11వేల 240 గుట్కా ప్యాకెట్లు కలిగిన వివిధ రకాలు అయిన గుట్కా పొగాకు ఉత్పత్తులను జిల్లా ఎస్పి ఉత్తర్వుల మేరకు కావలి డిఎస్పి ప్రసాద్ సూచనలతో కావలి రూరల్ సిఐ ఆధ్వర్యంలో రూరల్ పోలీసులు నిఘా ఉంచి పట్టుకోవడం జరిగిందని శనివారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి ప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ముద్దాయిలను అరెస్టు చేయడంలో పాల్గొన్న అధికారులను, సిబ్బందిని డిఎస్పి ప్రసాద్ అభినందించారు. ఈకార్యక్రమంలో కావలి డిఎస్పి ప్రసాద్, రూరల్‌సిఐ ఖాజావలి, ఎస్ఐ వీరేంద్రబాబు, వెంకటరావు, సిబ్బంది శ్రీనివాసులు రెడ్డి, కె ప్రసాద్, ఈర్షాద్, రాజేష్, వేణు, మాధవరావు, సాయి, పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి పత్రం అందచేత



కావలి, నవంబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: కావలి పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో శనివారం కావలి డివి జన్‌లోని కరెంట్ మీటర్ రీడర్స్ అందరు కలిసి ఉద్యోగభద్రత కల్పించాలని శనివారం ఆర్‌డిఓ శీనానాయక్‌కు వినతి పత్రం అందచేసారు. ఈసందర్భంగా మీటర్స్ రీడర్స్ బత్తుల రవిచంద్ర, శ్రీనివాసులు, మద్దెల ప్రసాద్, జీవన్ కుమార్, బాబురావు, చిన్న మాల్యాద్రి మాట్లాడుతూ తమ డిమాండ్‌లు అయిన పీస్ రేట్లు రద్దుచేసి కనీస వేతనం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెల డిపార్ట్‌మెంట్ వారు 15శాతంపర్సెంటేజ్ తీయించాలని ప్రయత్నిస్తున్నారని ఆపనిని విరమించుకోవాలని తెలిపారు. పీస్‌రేట్ గత ప్రభుత్వం 3.80పైసల నుంచి ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 3.20పైసలు చేసారని పాతరేట్లు మాకు ఇప్పించాలని ఆర్‌డిఓ శీనానాయక్‌ను కోరారు. ఉద్యోగభద్రత తమందరికి కల్పించాలని తెలిపారు.

## కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి కి ఘన నివాళులు



కావలి, నవంబర్ 20, ప్రజాపాలన ప్రతినిధి: కాటంరెడ్డి ఆదినారాయణ రెడ్డి వర్ధంతి సందర్భంగా అల్లూరు గ్రామంలో మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో ఆదినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈకార్యక్రమంలో అనంతరాజు కృష్ణంరాజు ,గోసల గోపాల్ రెడ్డి , శేఖర్ రెడ్డి ,పాలవెల్లి పద్మనాభరెడ్డి ,పూనూరు మొరళిధర్ రెడ్డి, షేక్ రఫీ, ఏటూరి శివ, గోపికృష్ణ, పంగా వెంగళరెడ్డి, అప్పల కళ్యాణ్ చక్రవర్తి,శానం హరి, తిరుమల రెడ్డి,.వేణుబాబు, రాజు, అభిమానులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ... తెదేపా నేతల నిరసన



నరసాపురం, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి): అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులపై వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక తెదేపా కార్యాలయం నుండి భారీ ర్యాలీతో శివాలయం సెంటర్, మెయిన్ రోడ్డు మీదుగా అంబేద్కర్ సెంటర్ చేరుకొని ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పసుపులేటి రత్నమాల, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి లు మాట్లాడుతూ వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి సమక్షంలో ప్రతిపక్ష నేత కుటుంబంలోని మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమని మహిళలకు సముచిత స్థానం కల్పించాల్సిన ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా అదే మహిళలపై దారుణమైన దూషణలకు పాల్పడడం మహిళల పట్ల వారికున్న ఉద్దేశాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. మహిళలను చట్టసభలలోనే గౌరవించలేని ముఖ్యమంత్రి సామాన్య ప్రజలకు ఏవిధంగా న్యాయంచేస్తారని ఇది వైసిపి పతనానికి నాంది అని అన్నారు. సుదీర్ఘ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడును అవమానించిన తీరు ప్రజలను ముఖ్యంగా మహిళలను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రతిపక్ష నేతలపై చేస్తున్న దూషణలపట్ల ప్రజలు సిగ్గుతో తలదించుకు%శీ%టున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నేతలపై దాడులు, హత్యలతో ఆంధ్రరాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయని వారు హెచ్చరించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రినిచేసి అసెంబ్లీకి పంపేవరకు ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త ఆయన వెన్నంటి ఉండి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాలూరి బాబ్జి, పార్టీ నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్, జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, అధికారి అనంత రామారావు, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, ఎండి మౌలాలి, కోరాడ పాపారావు, భూపతి మంగయ్యనాయుడు, భూపతి బాబ్జి, మల్లాడి మూర్తి, కొలచన పద్మ, చల్లా పద్మావతి, పెమ్మాడి శశి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ రైతు ఉద్యమానికి జే..జే లు....

### నల్ల చట్టాలకు రద్దుకు మద్దతుగా ర్యాలీ



. చిలకలూరిపేట. (ప్రజాపాలన ప్రతినిధి)స్థానిక పండరీపురంలో గల ఏలూరి సిద్దయ్య విజ్ఞాన మందిరంలో ఆదివారం నాడు ఉదయం 10.00 గం.కు""నల్ల చట్టాల"" రద్దుకు మద్దతుగా సమావేశం జరుగుతుందని సి.ఐ. టి.యూ.మాండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశం అనంతరం ర్యాలీగా స్థానిక కార్యాలయము నుంచి ఎన్.ఆర్.టి. సెంటర్ మీదగా సుభాసు చంద్రబోస్ విగ్రహము వద్దకు ర్యాలీ జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో అఖిల పక్షాలు,దళిత, గిరిజన,ముస్లిమ్, ప్రజా సం ఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు కావున ఈ సమావేశానికి అఖిల పక్షాలు దళిత,గిరిజన, ముస్లిమ్,ప్రజా సంఘాల వారు పాల్గోనలన్నారు.

## పొన్నూరు లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం



పొన్నూరు: నవంబర్20( ప్రజా పాలన ప్రతినిధి ) : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను వైకాపా నాయకులు శనివారం దగ్ధం చేశారు. స్థానిక ఐలాండ్ సెంటర్ లో జరిగిన నిరసన కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రెచ్చగొట్టేలా చంద్రబాబు మాట్లాడారన్నారు. సానుభూతి కోసం చంద్రబాబు డ్రామాలు వేస్తున్నారన్నారు. తమ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యుల పట్ల చంద్రబాబు రెచ్చగొట్టేలా మాట్లాడడం 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగా అలా మాట్లాడటం తగదన్నారు. తమ ఎమ్మెల్యే కిలారి రోశయ్య కారును తెదేపా గుండాలు అడ్డగించదాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో వడ్రానం ప్రసాదరావు,బోనిగల వేణు ప్రసాద్,ఎంపీపీ భవనం పద్మాలీలనాజర్,భవనం శ్రీనివాస రెడ్డి మూకీరి అనిల కుమారి,షర్మిల బొద్దులూరి రంగారావు పాల్గొన్నారు.

## ముస్లిం,మైనారిటీల సంక్షేమంకోసం ఎమ్మెల్సీకరీమున్నీసా చేసిన సేవలు చిరస్మరణీయం - చీరాల మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ కబీర్



చీరాల(ఒంగోలు) : ముస్లిం,మైనారిటీ ప్రజల సంక్షేమం కోసం, ఎమ్మెల్సీ కరీమున్నీసా చేసిన సేవలు చిరస్మరణీయమని చీరాల మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ కబీర్ అన్నారు. వైఎస్ఆర్సిపి శాసనమండలి సభ్యురాలు షేక్ కరిమున్నీసా, ఆకస్మిక మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని కోరుతున్నామని, ఎమ్మెల్సీ షేక్ కరీమున్నీసా చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. సంతాపం ప్రకటించిన వారిలో, చీరాల పట్టణ కోఆప్షన్ సభ్యులు షేక్ హుమయూన్ కబీర్, షేక్ ఫాతిమా, షేక్ మహమూద్, షేక్ సుభాని, షేక్ రియాజ్ బాష మరియు వైఎస్ఆర్ సీపీ మైనార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

# వైసీపీ నేతలది నీచ రాజకీయం



నరసాపురం, నవంబర్ 20 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వారి కుటుంబ సభ్యులను అసెంబ్లీలో వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు వ్యక్తిగతంగా అవమానించడాన్ని తీవ్రంగాఖండిస్తూ నరసాపురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవనాయుడు ఆదేశాలతో శనివారం నియోజకవర్గ తెదేపా నాయకులు నల్ల కండువాలతో నిరసన వ్యక్తంచేశారు. చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేవరకు కష్టపడి పనిచేస్తామని వారు ప్రమాణంచేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ దేవాలయం లాంటి అసెంబ్లీలో 40 ఏళ్ల రాజకీయ అనుభవం కలిగిన నారా చంద్రబాబునాయుడుపై వ్యక్తిగత ఆరోపణలు చెయ్యటం సరికాదన్నారు. రాజకీయాల్లో ఒక్కరిపై ఒకరు విమర్శలు చేసుకోటం సాధారణమని కానీ మహిళలకు గౌరవం ఇవ్వాల్సిన సభలో మహిళపై వ్యక్తిగత ఆరోపణలు చెయ్యటం వైసిపి నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు. సత్తాఉంటే ప్రజా సంక్షేమంపై సభలోచర్చించి ప్రజలకు మంచిజరిగేలా చూడాలని ప్రభుత్వంపై వున్న ప్రజా వ్యతిరేకతను కప్పి పుచ్చుకోవటానికి ఇటువంటి పనులు చెయ్యటం సరికాదని విమర్శించారు. వైసీపీ నేతల రాజకీయం ఎంత నీచమో స్థానిక ఎన్నికల్లో ప్రజలు గ్రహించారని దొంగ ఓటర్లను తీసుకురావటం, ఓటర్లను బెదిరించి ఓట్లు వేయించుకోవటం, క్యూలు కట్టించి పోలీసుల సమక్షంలో డబ్బులు పంచడం ప్రజలు చూస్తున్నారని అన్నారు. వైసీపీ నేతల పాపాలు పండేరోజు దగ్గర్లోనే ఉందని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి చిటికెల రామ్మోహనరావు, బందారు ప్రతాప్ నాయుడు, బండారు పటేల్ రాజానాయుడు, కొట్టు పండు, అయితం తాన్ చందు, శింగంశెట్టి తాతాజీ, రెడ్డిమ్ శ్రీను, అడిదెల డానియల్, చాగంటి నరేంద్ర, మోసుగంటి శేఖర్, సాలాపు కొండ, పాలూరి ప్రసాద్, పులపర్తి సతీష్, అనుపోజు బాబ్జి, గంధం వినయ్, కొణెదల చిన్ని, నడిపూడి శ్రీను(బులెట్ శ్రీను), ఆరవ రాంబాబు, పులపర్తి శ్రీను, గొర్రెల ఆనంద్, చల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతకానికి వ్యక్తి మృతి



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి : బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో విద్యుత్తు ఘాతుకంతో ఎనికె వెంకటేశ్వరరావు(50) అనే వ్యక్తికి మృతి. సమాచారం అందుకున్న వీరవల్లీ పోలీసులు , అగ్నిమాపక సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం పోలీసులు , వీఆర్వో వివరాలు సేకరిస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ శశికుమార్



ఒంగోలు : నాగులుప్పలపాడుగ్రామంలో ప్రభుత్వపాఠశాలలో,పదోతరగతి చదువుతున్న ఓ విద్యార్థినికి పాఠశాల తరగతిగదిలో గుండెపోటుకు గురైఅయింది. అది గమనించిన ప్రధానోపాధ్యాయులు మాధవిలత 108కు సమాచారం అందించారు. ఈ లోపు విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని గమనించిన స్థానిక వైద్యులు డాక్టర్ ప్రమోద్,విద్యార్థినిని త్వరగా ఒంగోలుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. ఉప్పుగుండూరులో బందోబస్తు విధులు నిర్వహిస్తూ, సమాచారం అందుకున్న నాగులుప్పలపాడు ఎస్ఐ శశికుమార్, హుటాహుటిన పాఠశాలఆవరణకు చేరుకొని ఆపదలో ఉన్న విద్యార్థినిని,తనచేతులతో మోసుకుంటూ, వాహనంలోఎక్కించి మెరుగైన వైద్యం కోసం, ఆ విద్యార్థినిని ఒంగోలు కిమ్స్ వైద్యశాలలో చేర్పించారు. ఈ ఘటనతో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు,విద్యార్థిని కుటుంబసభ్యులు ఎస్ఐ శశి కుమార్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రతి రైతుకి, సంక్షేమపథకాలు నూరుశాతం అందజేయడమే లక్ష్యం: ఆర్ బి కె చైర్మన్ రమణారెడ్డి



చీరాల(ఒంగోలు) : వ్యవసాయం లాభసాటిగా ఉండేలా, ఆర్థికంగా రైతులు స్థిరపడేలా, రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, రైతు భరోసా కేంద్రం అడ్వైజరీ బోర్డు చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరాం ఆదేశాల మేరకు,ఆయన తనయుడు కరణం వెంకటేష్ బాబు సూచనలు పాటిస్తూ, వరుసగా కురుస్తున్న వర్షాల వలన, పంటలు ఏమైనా దెబ్బతిన్నాయేమోనని, చీరాల మండలం,గవినివారిపాలెం పరిధిలోని పొలాలను, గవినివారిపాలెం పంచాయతీ పరిధిలో గల, రెండు ఆర్ బి కే సెంటర్లను, చీరాల మండల ఆర్ బి కె అడ్వైజరీ కమిటీ బోర్డ్ చైర్మన్ కావూరి రమణారెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సుమతి సందర్శించారు. నీటమునిగిన వేరుశనగ, మినుము మొదలైన పంట భూములను పరిశీలించారు. వరి పంట భూములను పరీక్షించి అధికంగా ఉన్న వరి పొలం లోని నీటిని బయటకు పంపించాలని, తెగుళ్ల నుండి పంటను కాపాడటానికి, ఎలాంటి మందులు వాడాలో రైతులకు తెలియజేశారు. పంటలు నష్టపోయిన రైతులకు,తగిన నష్టపరిహారం ఇప్పించడానికి, వర్షాల వలన కానీ, ఇతర ఏవైనా ఇబ్బందులు రైతులు ఎదుర్కొంటే, తన దృష్టికి తీసుకువస్తే, ఎమ్మెల్యే కరణం బలరాం, ఆయన తనయుడు కరణం వెంకటేష్‌ల సహకారంతో, సత్వరమే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ఈ సందర్భంగా రైతులకు, ఆర్‌బికె చైర్మన్ రమణారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర అధికారులు, రైతులు, వ్యవసాయ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన గ్రంధాలయం వారోత్సవాలు



పొన్నూరు: నవంబర్20 (ప్రజా పాలన ప్రతినిధి) :గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా నిడుబ్రోలు జల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువంటే మాకిష్టం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పుస్తక పఠనం ద్వారా వచ్చే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయ సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు తాటి నరేష్ కుమార్, పాఠశాల హెచ్ ఎం. రుద్రపాటి వసుంధరాదేవి,సాంబిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ లో తంజావూరు నృత్య శిక్షణ

### అంతర్జాతీయ కళాకారిణి రాజేశ్వరి చంద్రజ



కావలి, నవంబర్ 20 ప్రజాపాలన ప్రతినిధి : తెరమరుగైన తంజావూరు నృత్య శైలిని ఆన్ లైన్ లో నేర్పించే ప్రక్రియ కు అంతర్జాతీయ కళాకారిణి, సంగీత నాట్య గురువు డాక్టర్ శ్రీ మతి రాజేశ్వరి చంద్రజ వాడపల్లి శ్రీ కారం చుట్టారు. దక్షిణ భారత కీర్తి చిహ్నం అయిన తంజావూరు శైలి సరైన ఆదరణ లేక ఏనాడో తెరమరుగైందని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. అపూర్వ నృత్య శైలి కి నాట్యనీరాజనంలో భాగంగా సిరి సిరి మువ్వల పేరు తో ఆసక్తి కలవారికి ఆన్ లైన్ ద్వారా ఈ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. పన్నెండు యూరప్ దేశాలలో సంగీత, నృత్య అంశాలలో ప్రతి భను చాటిన రాజేశ్వరి చంద్రజ ఈ నృత్య శైలి మనుగడ కోసం ఈ కార్యక్రమం చేపట్టారు. ఆసక్తి కలవారు vrlrchandraja@gmail లో సంప్రదించవచ్చని చంద్రజ రాజేశ్వరి తెలిపారు.

## నేను, భువనేశ్వరి విలువలతో పెరిగాం... దీన్ని అంగీకరించలేం: పురంధరేశ్వరి

### వైసిపి నేతల వ్యాఖ్యలపై స్పందించిన పురందేశ్వరి, తన మనసు గాయపడిందని వెల్లడి



ఒంగోలు : ఏపీ అసెంబ్లీలో తన అర్ధాంగి భువనేశ్వరిని దారుణంగా మాట్లాడారంటూ, టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ప్రెస్ మీట్ లో కన్నీటి పర్యంతం కావడంతో, వైసిపి నేతల వ్యాఖ్యలపైస్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు సినీ నటులు నందమూరి తారక రామారావు కుమార్తె, బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి దగ్గుబాటి పురంధరేశ్వరి స్పందించారు. అసెంబ్లీలో తన సోదరి నారా భువనేశ్వరిని వైసీపీ నేతలు దూషించారన్న ఆరోపణలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "భువనేశ్వరి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా ఇవాళ జరిగిన ఘటనతో నా మనసు నిజంగా గాయపడింది. అక్కాచెల్లెళ్లుగా మేం ఎన్నో విలువలతో పెరిగాం. ఈ ఘటనను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించలేం" అని పేర్కొన్నారు.

# వైసీపీ నేతల వ్యాఖ్యలు అత్యంత దారుణం




చీరాల(ఒంగోలు) : సీనియర్ రాజకీయ నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేతలు, అత్యంత అవమానకరంగా, కించపరిచే వ్యాఖ్యలు చేయడం చాలా దారుణమని, అత్యంత బాధాకరమని టిడిపి చీరాల టిడిపి నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, రాజకీయ అనుభవం ఉన్న మాజీ ముఖ్యమంత్రి అనే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా, చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులపై, గౌరవప్రదమైన శాసనసభలోనే అనుచితవ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేసినట్లే అన్నారు. ప్రజలే వైసిపి నేతలకు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడు వంటి సీనియర్ రాజకీయ నాయకుని కే,కంటతడి పెట్టించే దుస్థితి తీసుకురావటం, ఏం మాట్లాడుతున్నారో, ఏం చేస్తున్నారో తెలియని విధంగా వైసీపీనేతలు అహంకార పూరితంగా వ్యవహరించడం, అసభ్య పదజాలంతో కించపరచడం సిగ్గుచేటన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై చేసిన వ్యాఖ్యలను, తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమావేశంలో చీరాల తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీజెడ్పిటిసి గుద్దంటి. చంద్రమౌళి, ఉపసర్పంచ్ కౌతరపు జనార్ధన్, ఈడిగ మోహన్ గౌడ్, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొన్నూరు మండలంలో వ్యవసాయ జెడి ఏ పర్యటన



పొన్నూరు నవంబర్ 20(ప్రజా పాలన ప్రతినిధి) అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించేందుకు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ గుంటూరు విజయభారతి శనివారం పొన్నూరు మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలను పరిశీలించారు. బ్రాహ్మణ కోడూరు తదితర గ్రామాలలో నీట మునిగిన వరి, వినుము పంట పొలాలను పరిశీలించారు. పొన్నూరు ఎడిఏ. సిహెచ్ .తిరుమల దేవిని పంట నష్టం అంచనా , నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, తగు సలహాలను రైతులకు వివరించాలని సూచించారు. పూర్తిగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# అఖండ ప్రీ రిలీజ్ లో మార్పులు.?




ప్రస్తుతం నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా తన మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను దర్శకత్వంలో హ్యాట్రిక్ సినిమాగా "అఖండ" అనే భారీ యాక్షన్ ఎంటర్టైనర్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా కోసం నందమూరి అభిమానులు ఎప్పుడు నుంచో చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మరి ఇదిలా ఉండగా ఇప్పుడు ఉన్న గ్యాప్ లో సినిమా ప్రీ రిలీజ్ కి డేట్ మరియు వేదికలను మేకర్స్ ఫిక్స్ చేస్తున్నారని టాక్ ఉంది. అయితే ఇప్పుడు ఈ ప్లాన్ లో కొన్ని మార్పులు ఉన్నాయని టాక్. మొదటగా విశాఖలో ఈ ప్రీ రిలీజ్ ఉండొచ్చని స్ట్రాంగ్ బజ్ ఉండగా ఇప్పుడు ఇందులో మార్పు చోటు చేసుకుంది. ఈ వేడుక హైదరాబాద్ శిల్ప కళావేదిక లో చెయ్యాలని ఫిక్స్ చేశారట. మరి వాతావరణ మార్పులు దీనికి కారణమేమో కానీ హైదరాబాద్ లో ఈ వేడుకలు వచ్చే 27 కానీ 28న కానీ జరగనున్నట్టు ఇప్పుడు సమాచారం. మరి దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది.

# "సర్కారు వారి పాట" అప్డేట్ ఇప్పుడప్పుడే లేదు.!




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు పరశురామ్ పెట్ల తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా "సర్కారు వారి పాట" కోసం అందరికీ తెలిసిందే. మహేష్ కెరీర్ లోనే మోస్ట్ స్పెషల్ సినిమాగా దీనిని అభిమానులు ట్రీట్ చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే దర్శకుడు కూడా సాలిడ్ విజువల్స్ తో ఈ సినిమాని ట్రీట్ ఇచ్చే విధంగా తెరకెక్కిస్తున్నాడు.అయితే ఇదిలా ఉండగా ఇప్పుడు ఈ సినిమా మినహా టాలీవుడ్ లోని అన్ని సినిమాల అప్డేట్స్ ఏవోటి వస్తున్నాయి. దీనితో అభిమానులు చాలా ఆసక్తిగా ఈ అప్డేట్ కోసం ఎదురు చూస్తున్నారు. మరి దీనిపైనే నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ ని అడిగితే ఓ క్లారిటీ ఇచ్చేసారు. ఇంకా దానికి చాలా టైం ఉందని అదెప్పుడు వస్తుందో అప్పుడు రచ్చ చేస్తుంది అన్నట్టుగా రిప్లై ఇచ్చారు. సో ఇప్పుడప్పుడే సర్కారు వారి పాట నుంచి ఎలాంటి అప్డేట్ వచ్చే సూచనలు లేవని చెప్పాలి.

# రాధే శ్యామ్ నుంచి మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఈ డేట్ కి?




పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా దర్శకుడు రాధా కృష్ణ తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం "రాధే శ్యామ్". ఎన్నో అంచనాలు నెలకొల్పుకున్న ఈ చిత్రం రిలీజ్ కి రెడీ అవుతున్న సందర్భంగా మేకర్స్ ఇక వరుస అప్డేట్స్ ఇవ్వడం కూడా స్టార్ట్ చేశారు. అలా రీసెంట్ గా సినిమా మోస్ట్ అవైటెడ్ అప్డేట్ ఫస్ట్ సాంగ్ ని మేకర్స్ రిలీజ్ చేశారు. దానికి భారీ రెస్పాన్స్ కూడా వచ్చింది. ఇక ఇప్పుడు ఇంకో కీలక అప్డేట్ కి సమయం దగ్గర పడుతుందట. అది కూడా సినిమాలోని రెండో సాంగ్ కోసం అన్నట్టు టాక్. మరి ఇది కూడా ఈ వచ్చే నవెంబర్ 23 న రాబోతుందట. దీనిపై అప్డేట్ ని ఈ రోజుకి ఫిక్స్ చేసినట్లుగా బజ్. మరి దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది.

## గుబులు రేపుతున్న శ్రీలంకన్ బ్యూటీ జాక్విలన్

అందానికి అందం.. స్టన్నింగ్ పెర్ఫామెన్సెస్ తో శ్రీలంకన్ బ్యూటీ జాక్విలిన్ ఫెర్నాండెజ్ ఇటీవల కెరీర్ పరంగా దూసుకుపోతోంది. బ్యాడ్ బోయ్! అంటూ సాహో ప్రభాస్ సరసన ఆడిపాడిన ఈ బ్యూటీ తెలుగు లోగిళ్లకు సుపరిచితమే. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హరి హర వీరమల్లు చిత్రంలోనూ జాకీ నటిస్తోంది.పరిశ్రమలో హాటెస్ట్ బ్యూటీగా జాకీ సూపర్ హాట్ గ్లామరస్ లుక్స్ అద్భుతమైన వ్యక్తిత్వంతో ప్రపంచాన్ని ఆకర్షిస్తోంది. జాక్విలిన్ తాజాగా ఇన్ స్టా వేదికగా షేర్ చేసిన హాట్ ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. జాకీ వైట్ కార్సెట్ టాప్ .. బైకర్ షార్ట్స్ ధరించి హాట్ లుక్ తో కవ్విస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు అంతర్జాలం లో వైరల్ గా మారాయి.జాక్విలిన్ ఫెర్నాండెజ్ చివరిసారిగా భూత్ పోలీస్ అనే చిత్రంలో నటించింది. తనదైన అద్భుత నటనా నైపుణ్యం తో ఈ బ్యూటీ అందరినీ ఆశ్చర్య పరిచింది. జాక్విలిన్ కి యూట్యూబ్ ఛానెల్ కూడా ఉంది. అక్కడ తన షూట్ లైఫ్ ఆన్-సెట్ మస్తీ నుండి బీటీఎస్ వీడియోలను క్రమం తప్పకుండా పోస్ట్ చేస్తుంది. జాక్విలిన్ ఫెర్నాండెజ్ బిజీ షెడ్యూల్ లో ఉన్నా నిరంతరం తన అభిమా నుల్ని మాత్రం మిస్ కాదు. కెరీర్ పరంగా చూస్తే.. జాక్విలిన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. సర్కస్- రామ్ సేతు-బచ్చన్ పాండే - ఎటాక్- కిక్ 2 వంటి చిత్రాలు క్యూలో ఉన్నాయి. ఇంకా చాలా ప్రాజెక్ట్ లు ప్రకటించాల్సి ఉంది.

# సీనియర్ హీరోతో నటించడానికి హాట్ బ్యూటీకి షాకింగ్ రెమ్యూనరేషన్..?



దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరిగా వెలుగొందిన శృతి హాసన్.. 'కాటమరాయుడు' తర్వాత తెలుగు సినిమా చేయడానికి దాదాపు నాలుగేళ్ల సమయం తీసుకుంది. అయితేనేం 'క్రాక్' వంటి బ్లాక్ బస్టర్ మూవీతో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చింది. ఇదే క్రమంలో 'వకీల్ సాబ్' సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దీంతో మళ్ళీ క్రేజీ హీరోయిన్ గా మారిపోయిన శృతి.. పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'సలార్' లో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తో రొమాన్స్ చేసే ఛాన్స్ కొట్టేసింది. ఈ సినిమాతో అమ్మడు నేషనల్ వైడ్ క్రేజ్ తెచ్చుకుంటుందని భావిస్తుండగా.. ఇటీవలే సీనియర్ హీరో బాలకృష్ణ సరసన నటిస్తున్నట్లు ప్రకటించింది.నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో ఓ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇందులో బాలయ్య సరసన శృతి హాసన్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవలే హీరోహీరోయిన్ల మీద క్లాప్ కొట్టి లాంఛనంగా సినిమాని ప్రారంభించారు. అయితే ఈ చిత్రంలో నటించడానికి శృతి భారీ రెమ్యూనరేషన్ డిమాండ్ చేయడంతో పాటుగా కొన్ని కండిషన్స్ కూడా పెట్టినట్లు టాక్ నడుస్తోంది.శృతి హాసన్ కు ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ దాదాపు రెండున్నర కోట్ల రూపాయలు రెమ్యునరేషన్ గా చెల్లిస్తున్నారట. ఇప్పటి వరకూ శృతి నటించిన తెలుగు సినిమాల్లోకెల్లా ఇదే అత్యధిక పారితోషికమని తెలుస్తోంది. అలానే రొమాంటిక్ సీన్స్ ఇంటిమేట్ సన్నివేశాలు లేకుండా చూడాలని కోరిందట. వీటన్నింటి కంటే ముందు సీనియర్ హీరోకి జోడీగా నటించడానికి ఒప్పుకోలేదట. అయితే దర్శకుడు గోపీచంద్ మలినేనితో ఉన్న స్నేహంతో తన షరతులకు నిర్మాతలు అంగీకరించడంతో ఈ ప్రాజెక్ట్ కు సైన్ చేసిందట. ఇందులో నిజమెంతో తెలియదు కానీ శృతి హాసన్ కండిషన్స్ గురించే ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ నడుస్తోంది.కాగా నందమూరి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ చిత్రంలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికి 'జై బాలయ్య' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇందులో శృతి హసన్ తో పాటుగా మరో హీరోయిన్ కూడా భాగం కానుందని టాక్. థమన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. జనవరి నుంచి ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని సమాచారం.

# "బంగార్రాజు" పై అదిరే అప్డేట్స్ ఇచ్చిన నాగ్.!




అక్కినేని నాగార్జున హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అండ్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ లలో దర్శకుడు కళ్యాణ్ కృష్ణ చేస్తున్న చిత్రం "బంగార్రాజు" కూడా ఒకటి. తన హిట్ సినిమా "సోగ్గాడే చిన్నాయన" కి సీక్వెల్ లా కాదు కానీ ఆ బ్యాక్ డ్రాప్ లో ఒక ఫ్రాంచైజ్ లా చేస్తున్న సినిమా ఇది. మంచి అంచనాలు ఉన్న ఈ సినిమా నుంచి మేకర్స్ ఎప్పటికప్పుడు ఇంట్రెస్టింగ్ అప్డేట్స్ ఇస్తుండగా.. ఇప్పుడు ఎట్టకేలకు ఓ అదిరే అప్డేట్ ని అందిస్తున్నట్టుగా కింగ్ నాగ్ రివీల్ చేశారు. అదేమిటంటే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చెయ్యబోతున్నారట. వచ్చే నవంబర్ 22న సాయంత్రం 5 గంటల 22 నిమిషాలకు "బంగార్రాజు" ఫస్ట్ లుక్ తో పలకరించనున్నాడట. అలాగే టీజర్ నవంబర్ 23న ఉదయం 10 గంటల 23 నిమిషాలకు రిలీజ్ చేస్తున్నట్టు అదిరే అప్డేట్స్ ఇచ్చారు. ఇక ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తుండగా జీ స్టూడియోస్ మరియు అన్నపూర్ణ స్టూడియోస్ వారు సంయుక్తంగా నిర్మాణం అందిస్తున్నారు.

# చాలా రోజుల తర్వాత ఫ్యాన్సీ లుక్ లో కనిపించనున్న చరణ్..!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ - అగ్ర దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో 15 సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇందులో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. ఇటీవలే ఈ చిత్రాన్ని గ్రాండ్ గా లాంచ్ చేసారు. ఇప్పటికే 'కేజీయఫ్' ఫైట్ మాస్టర్స్ అన్బు అరివ్ నేతృత్వంలో చరణ్ పాల్గొన్న భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ క్రమంలో ఇప్పుడు చెర్రీ - కియరా ల మీద శంకర్ ఓ సాంగ్ ని షూట్ చేస్తున్నారని తెలుస్తోంది.శంకర్ సినిమాలలో సాంగ్స్ అంటే ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. భారీ బడ్జెట్ తో సెట్స్ నిర్మాణం చేపట్టి విజువల్ వండర్ లా పాటలను తెర మీద ఆవిష్కరిస్తారు. ఇప్పుడు %=జ%15 కోసం స్టార్ డైరెక్టర్ అలాంటి సాంగ్ ని రూపొందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్ సిటీలో దీని కోసం అద్భుతమైన కలర్ ఫుల్ సెట్ ను ఏర్పాటు చేసినట్లు సమాచారం. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో రామ్ చరణ్ - కియారా అద్వానీలపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. థమన్ ఈ సాంగ్ కు ట్యూన్ కంపోజ్ చేశారు.'శివాజీ' సినిమాలోని 'వాజీ వాజీ' పాట మాదిరిగా కలర్ ఫుల్ గా ఉండేలా గ్రాండియర్ గా ఈ సాంగ్ ను డిజైన్ చేస్తున్నారట. 'ఆర్.ఆర్.ఆర్' 'ఆచార్య' సినిమాల కారణంగా గత కొన్నేళ్లుగా ట్రెండీ కాస్ట్యూమ్స్ కు దూరంగా ఉన్న చెర్రీ.. ఈ పాట కోసం కలర్ ఫుల్ బ్రాండెడ్ దుస్తుల్లో ఫ్యాన్సీ లుక్ లో కనిపిస్తున్నారని తెలుస్తోంది. ఈ పాట సినిమాలో హైలైట్ గా నిలిచే అంశాల్లో ఒకటిగా నిలుస్తుందని అందరూ భావిస్తున్నారు.శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు - శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. దిల్ రాజు బ్యానర్ లో వస్తున్న మైలురాయి 50వ చిత్రం కావడంతో బడ్జెట్ కు ఏమాత్రం వెనుకాడకుండా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇప్పుడు షూట్ చేస్తున్న పాటకు భారీ బడ్జెట్ కేటాయించారని టాక్. సాధారణంగా మీడియం బడ్జెట్ లో రెండు సినిమాలు తీసే దిల్ రాజు.. శంకర్ సినిమాలో ఒక్క పాట కోసమే భారీ మొత్తంలో ఖర్చు చేస్తున్నారని తెలుస్తోంది.

## పుష్ప మాస్ డాన్ పాటని ఓ రేంజ్ లో ఎంజాయ్ చేస్తున్నారు.!




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ సినిమా "పుష్ప" కోసం అందరికీ తెలిసిందే. క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన ఈ భారీ సినిమా పాన్ ఇండియన్ వైడ్ రచ్చ చేసేందుకు రెడీ అవుతుంది. అయితే ఈ సినిమా మ్యూజిక్ ఆల్బమ్ నుంచి ఒకదాన్ని మించి ఇంకో అదిరే చార్ట్ బస్టర్ సాంగ్ వస్తూనే ఉంది.ఆల్రెడీ భారీ అంచనాలు ఉన్న ఈ కాంబో కి తగ్గట్టే దేవిశ్రీ ప్రసాద్ ఇస్తున్న ప్రతీ పాటని ఓ రేంజ్ లో బన్నీ ఫ్యాన్స్ మరియు మ్యూజిక్ లవర్స్ ఎంజాయ్ చేస్తున్నారు. ఇక నిన్న వచ్చిన "ఏయ్ బిడ్డా ఇది నా అడ్డా" సాంగ్ అయితే మాస్ ఆడియెన్స్ కి ఓ రేంజ్ లో ఎక్కేసింది.బన్నీ ని మాస్ డాన్ గా ప్రెజెంట్ చేసిన ఈ సాంగ్ ఇప్పుడు భారీ రెస్పాన్స్ తో కూడా దూసుకెళ్తుంది. ముఖ్యంగా ఇందులోని సాహిత్యం దానికి తగ్గట్టుగా బీట్స్ విజువల్ గా బన్నీ యాటిట్యూడ్ ని ఈ సాంగ్ విన్నవారు అమితంగా ఇష్టపడుతున్నారు. ఇక ఇదంతా చూస్తుంటే "పుష్ప" ఆల్బమ్ పెద్ద హిట్ అయ్యేలా కనిపిస్తుంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at : Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com